శ్రీరస్తు

శ్రీ సిద్ధనాథ విరచిత

# ఆరూఢరత్నసిద్ధాంజనము

ఆంధ్రతాత్పర్య సహితము

[illegible] రామకృష్ణశాస్త్రి


ప్రకాశకులు

వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్

26, రామానుజ అయ్యర్ వీధి, చెన్నై - 600 021

ఫోన్: 25951378

*****

ఆంధ్రప్రదేశ్ కార్యాలయము

8, హస్తినాపురం (దక్షిణం)

నాగార్జున సాగర్ రోడ్డు, వైశాలీ నగర్ పోస్టు,

హైదరాబాదు - 500 079.

ఫోన్: 040-24093427


All Rights Reserved

Scanned by CamScanner

# విషయసూచిక.


| విషయము. | పుట. |
|---|---|
| రాశ్యధిపతులు | 1 |
| ఉచ్చనీచరాశులు | 2 |
| గ్రహములకు శత్రుత్వము | 4 |
| కాలాధిపతులు | ,, |
| గ్రహములు సంచరించుస్థానములు | ,, |
| గ్రహదృష్టిక్రమము | 5 |
| గ్రహప్రకృతులు | ,, |
| గ్రహములయొక్క ఆకారములు | ,, |
| గ్రహములయొక్క వర్ణములు | ,, |
| గ్రహములకు సంబంధమగు రసములక్రమము | 6 |
| స్త్రీపురుషగ్రహములు | ,, |
| గ్రహములయొక్క గుణములు | ,, |
| గర్భ, ద్వార, బాహ్య, రాశుల క్రమము | 7 |
| పృష్ఠోదయాదిరాశులు | ,, |
| చతుష్పదాదిరాశులక్రమము | ,, |
| మేషాదిరాశులచేత నిర్ణయింపఁబడు ప్రశ్నాదులక్రమము | 8 |
| నక్షత్ర పాదగణ్యములచే తెలియంగు ప్రశ్నక్రమము | ,, |
| దిశముష్టి చెప్పుటకు ప్రశ్నక్రమము | 9 |
| తాంబూలప్రశ్నక్రమము | 10 |

| విషయము. | పుట. |
|---|---|
| గ్రంథాంతరతాంబూలప్రశ్నక్రమము | 10 |
| కార్యసిద్ధ్యసిద్ధినిర్ణయము | 11 |
| గ్రహములయొక్క జాతులు | 14 |
| జీవనిర్జీవప్రశ్నక్రమము | ,, |
| జీవనిర్జీవచింతాక్రమము | 15 |
| స్వర్ణాదిధాతుచింతాగ్రహక్రమము | 16 |
| భూతభవిష్యద్వర్తమానకాల కార్యాకార్యస్థితిక్రమము | ,, |
| మేషాదిద్వాదశరాసులయొక్కఫలము. | |
| మేషరాశిఫలము | 17 |
| వృషభరాశిఫలము | ,, |
| మిథునరాశిఫలము | ,, |
| కటకరాశిఫలము | 18 |
| సింహరాశిఫలము | ,, |
| కన్యారాశిఫలము | ,, |
| తులారాశిఫలము | ,, |
| వృశ్చికరాశిఫలము | 19 |
| ధనూరాశిఫలము | ,, |
| మకరరాశిఫలము | ,, |
| కుంభరాశిఫలము | ,, |
| మీనరాశిఫలము | 20 |


Scanned by CamScanner

# విషయసూచిక.


| విషయము. | పుట. |
|---|---|
| ప్రశ్నలగ్నమునకు, ధన, భూమి, విద్యా, శత్రు, యుద్ధ, దేవాలయ. లాభ, భోగ, భావాదులు నిర్ణయించి చెప్పఁదగిన క్రమము:— | |
| లగ్నమునకు ద్వితీయస్థానవిషయము. | 20 |
| చతుర్థస్థానభావము | ,, |
| పంచమస్థానభావము | ,, |
| షష్ఠస్థానభావము | 21 |
| సప్తమస్థానభావము | ,, |
| అష్టమస్థానభావము | ,, |
| నవమస్థానభావము | ,, |
| దశమస్థానభావము | 22 |
| ఏకాదశస్థానభావము | ,, |
| ద్వాదశస్థానభావము | ,, |
| ప్రశ్నచక్రము | 23 |
| భోజనద్రవ్యాదినిర్ణయము | 24 |
| అంగస్పర్శప్రశ్నలక్షణము | 26 |
| ప్రశ్నలు | 27 |
| (౧) దేశాంతరస్థప్రశ్న:— | ,, |
| మఱియొకవిధముగఁ బ్రశ్నచెప్పు నట్టి క్రమము | 28 |

| విషయము. | పుట. |
|---|---|
| (౨) ఆయుః ప్రశ్న:— | 29 |
| (౩) నిధిప్రశ్న:— | ,, |
| (౪) పశుప్రశ్న:— | 31 |
| (౫) చోరప్రశ్న:— | ,, |
| (౬) చోరవయోనిర్ణయము:— | 32 |
| (౭) చోరజాతినిర్ణయము:— | 33 |
| (౮) చోరుని లక్షణము:— | 34 |
| (౮) స్త్రీపురుషచోరక్రమము:— | 36 |
| (౯) చోరహృతభూషణాది ధనక్రమము:— | 37 |
| (౧౦) చోరద్రవ్య ముండుస్థాన క్రమము:— | 38 |
| (౧౧) చౌర్యద్రవ్యము, సమీప దూరముల నుండు క్రమము తెలియుమార్గము:— | 40 |
| (౧౨) వివాహప్రశ్నక్రమము:— | 45 |
| (౧౩) గర్భప్రశ్నక్రమము:— | 49 |
| (౧౪) వ్యాధిప్రశ్నక్రమము:— | 51 |
| (౧౫) వృష్టిప్రశ్నక్రమము:— | 53 |
| (౧౬) కూపప్రశ్నక్రమము:— | 54 |
| పరాశక్తిచక్రము | 57 |


Scanned by CamScanner

శ్రీ ర స్తు.

# ఆరూఢరత్నసిద్ధాంజనము

## ఆంధ్రతాత్పర్యసహితము.

శ్లో. ప్రణమ్య శంకరం సాంబం భక్తాభీష్టఫలప్రదం,
రచయామ్యహమారూఢరత్నసిద్ధాంజనం శుభమ్. 1

తాత్పర్యము. భక్తులకు సమస్తాభీష్టముల నిచ్చువాఁడును, పార్వతీసమేతుండును నైన శంకరుని నమస్కరించి, ఆరూఢరత్నసిద్ధాంజన మను గ్రంథమును, నేను రచియించుచున్నాఁడను. (ఇందులో, శంకరునకు నమస్కరించియుంట బాగని తోఁచెడిని.)

ఏతస్య ధారణాదేవ భావా గూఢా అపి స్వయం,
ప్రకాశంతే స్వయం సిద్ధాంజనేన నిధయో యథా. 2

గూఢములయిన గొప్పనిధులు సిద్ధాంజనమును దాల్చుటచేత స్వయముగాఁ గనుపించునట్లు, ఈయారూఢరత్నసిద్ధాంజన మనుగ్రంథమును అభ్యసించుటచేత, గూఢములుగ నుండు ప్రశ్నాదిభావము లన్నియును బాగుగఁ గనపట్టును.

### రాశ్యధిపతులు.

సింహస్యాధిపతి స్సూర్యః చంద్రః కర్కటకేశ్వరః,
మేషవృశ్చికయో ర్భౌమః కన్యామిథునయో ర్బుధః. 3
ధనుర్మీనద్వయోర్మంత్రీ తులావృషభయోర్భృగుః,
మకరే కుంభరాశౌ చ నాయక స్సూర్యనందనః. 4



Scanned by CamScanner

సింహరాశికి సూర్యుండును, కటకమునకుఁ జంద్రుండును, మేషవృశ్చిక రాసులకు నంగారకుండును, కన్యామిథునంబులకు బుధుండును, ధనుర్మీనములకు గురువును, తులావృషభములకు శుక్రుండును, మకరకుంభములకు శనైశ్చరుండును అధిపతులని తెలియఁదగినది.

## ఉచ్చనీచరాసులు.

సూర్యస్య మేష ఉచ్చస్స్యా చ్చీతాంశో ర్వృషభస్స్మృతః,
భౌమస్య మకర ప్రోక్తః కన్యా సౌమ్యస్య చోచ్చకః. 5
గురోశ్చ కటకం ప్రాహు స్తుంగం మీనం తథాభృగోః,
శనైశ్చరస్య చ తులారాశి రుచ్చ స్స్మృతో బుధైః. 6
రాహోస్తు స్వగృహం కన్యా వృషభ స్తుంగ ఈరితః,
కేతోశ్చ స్వగృహం మీనం వృశ్చిక స్తుంగసంజ్ఞకః. 7
ఉచ్చరాశే స్సప్తమస్తు రాశి ర్నీచః ప్రకీర్తితః,

సూర్యునకు మేషరాశియును, చంద్రునకు వృషభమును, కుజునకు మకరమును, బుధునకుఁ గన్యారాశియును, గురువునకుఁ గర్కాటకమును, శుక్రునకు మీనమును, శనైశ్చరునకుఁ దులారాశియును, రాహువునకు వృషభమును, కేతువునకు వృశ్చికంబును ఉచ్చరాసు లని తెలియఁ దగినది.

(కొన్ని గ్రంథములయందు రాహువునకు మిథునమును, కేతువునకు ధనస్సు నుచ్చరాసులని చెప్పఁబడి యున్నది.)

మఱియు, రాహువునకు స్వక్షేత్రము కన్యారాశి యనియు, సింహము మూలత్రికోణం బనియు, ధనుస్సు నీచరాశి యనియు, కేతువునకు మీనము స్వక్షేత్రంబనియు, కుంభము మూలత్రికోణమనియు, ధను స్సుచ్చరాశి యనియు, మిథునము నీచయనియు వృద్ధపారాశర్యమునందు చెప్పఁబడి యున్నది.

సూర్యాది సప్తగ్రహంబులకు నుచ్చరాసు లేవని చెప్పఁబడినవో, ఆ రాసులకు నేడవరాశి నీచస్థానమని తెలియఁ దగినది.

Scanned by CamScanner

| | | | |
|---|---|---|---|
| శు | ర | చ | |
| | ఉచ్చగ్రహ స్థితచక్రము. | | గు |
| కు | | | |
| | | శ | బు |

| | | | |
|---|---|---|---|
| బు | శ | | |
| | నీచగ్రహ స్థితచక్రము. | | కు |
| గు | | | |
| | చ | ర | శు |

| | | | |
|---|---|---|---|
| గు | కు | శు | బు |
| శ | స్వక్షేత్రస్థిత గ్రహచక్రము. | | చ |
| శ | | | ర |
| గు | కు | శు | బు |

| | | | |
|---|---|---|---|
| | కు | చ | |
| శని | మూలత్రికోణ గ్రహస్థిత చక్రము. | | |
| | | | ర |
| గు | | శు | బు |

| | | | |
|---|---|---|---|
| | | ఉచ్చ | |
| | రాహువుకు స్వక్షేత్రమూల త్రికోణోచ్చములు. | | |
| | | | మూల |
| నీచ | | | స్వక్షే |

| | | | |
|---|---|---|---|
| స్వక్షే | | | నీచ |
| మూల | కేతువుకు స్వక్షేత్రమూల త్రికోణోచ్చములు. | | |
| | | | |
| ఉచ్చ | | | |

Scanned by CamScanner

### గ్రహములకు శత్రుత్వము.

గురుశుక్రయోశ్చ వైరం బుధచంద్రయో స్తథైవస్యాత్,
శనిసూర్యయోర్విరోధః శనిభూమిజయో స్తథైవ విద్వేషః.
రాహుశ్చ సప్తమస్థాన స్థితఖేటస్య శాత్రవః,
ఏవం గ్రహాణాం విజ్ఞేయా పరస్పరవిరోధితా. 9

అనఁగా, గురుశుక్రులకును, చంద్రబుధులకును, రవిశనులకును, శన్యంగారకులకును శత్రుత్వ మని యెఱుంగునది. మఱియు, శనిశుక్రులకును, కుజబుధులకును, బుధశుక్రులకును, శుక్రునకు రవిచంద్రులును, శనికి సూర్యచంద్రాంగారకులును పరస్పర శత్రుత్వ మని యెఱుంగునది. రాహుకేతువులకుఁ దమ కేడవ యింట నుండు గ్రహము శత్రువైయుండునని తెలియఁదగినది.

### కాలాధిపతులు.

ప్రభాత ఇందుజ గురూ మధ్యాహ్నే రవి భూమిజౌ,
అపరాహ్నే భార్గవేందూ సంధ్యా మంద భుజంగమౌ.

ప్రాతఃకాలమునకు గురుబుధులును, మధ్యాహ్నమునకు సూర్యాంగారకులును, అపరాహ్ణకాలమునకు శుక్రచంద్రులును, సంధ్యాకాలమునకు శనిరాహువులును అధిపతులని తెలియఁదగినది.

### గ్రహములు సంచరించుస్థానములు.

భార్గవేందూ జలచరౌ జ్ఞ జీవౌ గ్రామచారిణౌ,
రాహు క్షితిజ మందార్కా ఉచ్యంతే వనచారిణః. 11

చంద్రశుక్రులు జలగ్రహంబు లనియుం, గురుబుధులు గ్రామమునందు సంచరించువా రనియు, శని కుజ రాహు సూర్యులు వనమునందు సంచరించువా రనియుం దెలియునది.

### గ్రహదృష్టిక్రమము.

తిర్యగ్దృష్టీ బుధసితౌ భౌమార్కా వూర్ధ్వదర్శినౌ,
జీవేందూ సమదృష్టీ చ రాహుమందావధోదృశౌ. 12

బుధశుక్రు లడ్డముగఁ జూచువారనియు, సూర్యాంగారకులు పైని జూచువారనియు, గురుచంద్రులు సమదృష్టిఁ జూచువారనియు, శనిరాహువులు క్రిందిచూపుగలవారనియు నెఱుఁగునది.

### గ్రహప్రకృతులు.

పిత్తం ప్రభాకర క్ష్మాజౌ శ్లేష్మం భార్గవ శీతగూ,
సమధాతూ జీవబుధౌ వాతలౌ రాహు మందకౌ. 13

సూర్యాంగారకులు పిత్తప్రకృతి నిచ్చువారనియు, శుక్రచంద్రులు శ్లేష్మప్రకృతి నిచ్చువారనియు, గురుబుధులు సమధాతుప్రకృతి నిచ్చువారనియు, రాహుశనులు వాతప్రకృతి నిచ్చువారనియు నెఱుంగునది.

### గ్రహములయొక్క ఆకారములు.

స్థూల ఇందుః సితఃఖండం చతురశ్రౌ భూమిజార్కకౌ,
వర్తులౌ సౌమ్యధిషణౌ దీర్ఘౌ మంద భుజంగమౌ. 14

చంద్రుఁడు స్థూలాకారంబుగను, శుక్రుఁడు తునకలువలె నాకారము గను, సూర్యాంగారకులు చచ్చౌకముగను, గురుబుధులు గుండ్రముగాను, రాహు శనులు దీర్ఘాకారముగ నుందురని తెలియఁ దగినది.

### గ్రహములయొక్క వర్ణములు.

రక్తవర్ణౌ కుజార్కౌ చ ధిషణః కాంచనద్యుతిః,
శుకపించ సమస్సౌమ్యః గౌరకాంతి రనుష్ణగుః. 15

కవి రత్యంత ధవళః ఫణీ కృష్ణ శ్శని స్తథా,
మందారోద్భవపుష్పైతు నవద్యుతి రనుష్ణగుః. 16

సూర్యాంగారకులు రక్తవర్ణము గలవారును, బృహస్పతి బంగారము వంటి రంగుగలవాఁడును, బుధుఁడు చిలుకపచ్చరంగు గలవాఁడును, చంద్రుఁడు తెలుపురంగు గలవాఁడును, శుక్రుఁడు తెలుపురంగు గలవాఁడును, శనిరాహువు లిద్దఱు నలుపురంగుగలవారును, చంద్రుఁడు మందారపుష్పమువంటి వర్ణము గలవాఁ డనియుఁ జెప్పుదురు. కేతువు చిత్రవర్ణముగలవాఁ డని యూహించు కొనునది.

## —౼ గ్రహములకు సంబంధమగు రసముల క్రమము. ౼—

కుజార్కౌ కటుకౌ జీవో మధుర స్తువరో బుధః,
క్షారామ్లౌ చంద్ర భృగుజౌ తిక్తౌ సర్పార్కనందనౌ. 17

సూర్యాంగారకులు కటురసమునకును, గురువు మధురరసమునకును, బుధుఁడు వగరురసమునకును, చంద్రుఁడు లవణరసమునకును, శుక్రుఁడు పులుసు రసమునకును, శనిరాహువులు చేదురసమునకును అధిపతులై యుందురు.

## —౼ స్త్రీపురుషగ్రహములు. ౼—

మంత్రి మంగళ మార్తాండానుశంతి పురుషాః బుధాః,
సోమ శ్శశిజ మందాహి భృగుపుత్రాశ్చ యోషితః. 18

సూర్యాంగారకగురువులు పురుషగ్రహములనియు, చంద్రబుధశనిరాహు శుక్రులు స్త్రీగ్రహంబులనియును, మఱియు బుధశనులు నపుంసక గ్రహములనియు నెఱుంగునది.

## —౼ గ్రహములయొక్క గుణములు. ౼—

మందార్క భౌమ భోగీంద్ర ప్రకృతేర్దుఃఖదా గుణాః,
జ్ఞ గురో శీతకిరణః శుక్రశ్చ సుఖదా స్సదా. 19

Scanned by CamScanner

శనిసూర్యకుజరాహువులు దుఃఖమును గలుగఁజేయునట్టిగుణము గలవారనియు, బుధగురుచంద్ర శుక్రులు నిరంతరము సుఖమును గలుగఁజేయునట్టిగుణములు గలవారనియు నెఱుంగునది.

### గర్భ, ద్వార, బాహ్య, రాసులక్రమము.

ధను ర్మీనశ్చ కన్యా చ మిథునం గర్భరాశయః,
మేష కర్కి తులా నక్రాః చత్వారో ద్వారరాశయః. 20
వృష సింహాశ్చ కుంభశ్చ వృశ్చికో బాహ్యరాశయః,

అనఁగా, ధనుర్మీనకన్యామిథున రాసులు గర్భరాసులనియును, మేష కటకతులామకరములు ద్వారరాసులనియును, వృషసింహకుంభవృశ్చికరాసులు బాహ్యరాసులనియు నెఱుంగునది.

### పృష్ఠోదయాదిరాసులు.

చాపోక్ష కర్కినక్రాజా స్తే పృష్ఠోదయరాశయః. 21
తిర్యఙ్మీన స్తథా శేషా రాశయో మస్తకోదయాః,

ధనస్సు, వృషభము, కటకము, మకరము, మేషము పృష్ఠోదయరాసులనియు, మీనము తిర్యగుదయరాశి యనియు, కుంభ, మిథున, కన్యా, సింహ, తుల, వృశ్చిక రాసులు శీర్షోదయ రాసులనియు తెలియఁదగినది.

### చతుష్పదాదిరాసులక్రమము.

చతుష్పదా మేషవృష సింహ చాపా భవంతిహి. 22
కులీ రాలీ బహుపదౌ పక్షిణౌ మృగ మీనభౌ,
ద్విపదా కుంభమిథున తులా కన్యాస్సమీరితాః. 23

అనఁగా మేషవృషసింహధనుస్సులు చతుష్పదరాసు లనియును, కటక వృశ్చికములు బహుపదరాసులనియు, మకర కుంభ మీన మిథున తులా కన్యలు ద్విపాద రాసులనియు తెలియఁ దగినది.

Scanned by CamScanner

**మేషాదిరాసులచేత నిర్ణయింపఁబడు ప్రశ్నాదులక్రమము.**

మేషే ద్విపాదచింతా స్యాద్వృషభే చ చతుష్పదాం,
మిథునే గర్భచింతా చ కర్కటే వ్యావహారికీ. 24
సింహేతు రాజచింతా స్యాత్కన్యాయాం స్త్రీవిచింతనం,
తులాయాం ధాతుచింతా చ వృశ్చికే రోగచింతనమ్. 25
చాపే యాత్రావిచింతా స్యాన్నక్రే కలహచింతనం,
కుంభేతు ధాన్యచింతా స్యాన్మీనే తస్కరచింతనమ్. 26

అనఁగా, ప్రశ్నలగ్నము మేషమైనచో ద్విపాదశేవ చింతయనియును, వృషభమైనయెడ పశువులకు సంబంధించిన ప్రశ్నయనియు, మిథునమైనపక్షమున గర్భప్రశ్నయనియు, కటకమునందు వ్యవహారచింతయనియు, సింహరాశియందు రాజచింత యనియు, కన్యాలగ్నమునందు స్త్రీచింతయనియు, తులారాశియందు ధాతుచింతయనియు (ధాతు = స్వర్ణాదిలోహములు), వృశ్చికమునందు రోగకష్టచింతయనియు, ధనుర్లగ్నమునందు యాత్రాదిచింతలనియు, మకరమునం గలహాదిచింతయనియు, కుంభలగ్నమున ధాన్యప్రశ్నయనియు, మీనలగ్నంబునఁ జోరప్రశ్నయని యెఱుంగునది.

**నక్షత్ర పాదసంఖ్యవలన నెఱుంగు ప్రశ్నక్రమము.**

అష్టాధికశతే సంఖ్యామేకాం బ్రూహీతి పృచ్ఛకం,
పృష్ట్వా తేనోక్తసంఖ్యాయా మశ్విన్యాద్యృక్షపాదతః. 27
మేషాదిరాశే రేకస్య నవపాదా ఇతిక్రమాత్,
మేషాదిరాశీ నిశ్చిత్య ఫలం బ్రూయాద్విచక్షణః. 28

ప్రశ్న యడుగవచ్చినవానిని (౧౦౮) నూటయెనిమిదిలో నొక సంఖ్యను చెప్పుమనియడిగి వానిచేతఁ జెప్పంబడు సంఖ్యను, మేషాదిరాసులలో, రాశి ౧-కి తొమ్మిదిపాదముల చొప్పున భాగించి లగ్నమును నిర్ణయించుకొన

వలయును. ఎట్లనఁగా, నూటయెనిమిదిలోఁ జెప్పఁబడిన సంఖ్య (౨౨) అను కొందము. ఈసంఖ్యను రాశి ౧.కి తొమ్మిదిపాదములం జొప్పున మేషాదిగా, మేషలగ్నమున చేర్పడినపాదములు ౯. ఇట్లు వృషభలగ్నమునకు నేర్పడిన పాదములు ౯. ఈరెండులొమ్మును జేరి ౨౨ లో ౧౮ పోను, నిలువ ౪-౩ లెక్కపెట్టినచో మిథునలగ్న మగుచున్నది గదా! ఇవ్విధమునం దెలుసు కొనునది. G. M. R K…

## దిశనుబట్టి చెప్పఁబడు ప్రశ్నక్రమము.

తత్కాల తిథివారర్క్ష యామాంశ్చైవ దిశంతథా,
ప్రత్యేకం గణయిత్వా తాం సంఖ్యామేకీకృతాం పునః. 29
ఆహృత్య చాష్టభిర్భాగం శేషేణైవం వదేత్ఫలమ్,

ప్రశ్న యడిగెడు కాలమునకు సరియగుతిథిని పాడ్యమి మొదలుగను, ఆట్టికాలమున చేర్పడు వారమును ఆదివారము మొదలుగను, ఆకాలమున నుండెడు నక్షత్రమును అశ్విని మొదలుగను, అప్పటియామును మొదటియామము మొదలుగను, ప్రశ్నయడిగిన దిక్కును తూర్పు మొదలుగను లెక్క చేసి, యామొత్తమును ౮ దిలో త్రోసివేయఁగ నెంత మిగులునో, ఆసంఖ్యనుబట్టి ఫలము చెప్పవలయునని యర్థము.

ఏకస్మిన్నవశిష్టే తు తృతీయే సప్తమే తథా. 30
వింశత్యాదివసైః కార్యసిద్ధిః స్యాదితి నిశ్చయః,
ద్వితయే చాష్టమేనైవ కార్యసిద్ధిర్భవేద్ధ్రువమ్. 31
అవశిష్టే చతుర్థేతు షష్ఠే చైవ దినత్రయాత్,
పంచమే త్వరితా సిద్ధిరేవం కాలవిదో విదుః. 32

౧-౩-౭ మిగిలినచో, నిరువదిదినములకుం గార్యసిద్ధి యగుననియు ౨-౮ మిగిలినపక్షమున నాకార్యసిద్ధియనియును, ౪-౬ మిగిలినచో మూఁడు

Scanned by CamScanner

దినములకుఁ దలంపు సమకూరుననియును, ౫ మిగిలిన నాకార్యము శీఘ్రముగ నగుననియు నిట్లు జ్యోతిశ్శాస్త్రవేత్తలచేఁ జెప్పఁబడినది.

### తాంబూలప్రశ్నక్రమము.

పృచ్ఛకస్తు సతాంబూలం దక్షిణాఫలమానయేత్,
దైవజ్ఞః పర్ణమాదాయ గణయేత్తద్యథాక్రమమ్. 33
నాగపర్ణస్య గణనాం ద్విగుణీకృత్య తద్ధ్రువం,
హారే ద్ద్వాదశభిర్భాగం చింతయే చ్ఛిష్టసంఖ్యయా. 34
మేషాది మీనపర్యంతాన్ రాశీన్ సమ్య గ్వినిర్ణయేత్,

అనఁగా, ప్రశ్న యడుగువారు, ఫలపుష్పదక్షిణతాంబూలముం గొని, దైవజ్ఞునికడకేఁగి, తెచ్చినవన్నియు నొక్కచోటఁ జేర్చి చేతంబట్టికొని, తాఁ దలంచిన కార్యమునకుఁగాను, దైవజ్ఞుని దేవునిగానెంచి, కార్యసిద్ధి కావలెనని ప్రార్థించి యా దైవజ్ఞుని ముందటంబెట్టి ప్రశ్నచేయవలయును. అంతట, ఆ దైవజ్ఞుండా తాంబూలమును, ఫలపుష్పదక్షిణలను, సంఖ్యచేసి ఆసంఖ్యను రెట్టించి, పండ్రెండుచే భాగింపఁగ, నిలువసంఖ్యచేత, మేషాదిరాసులను నిర్ణయించుకొనవలయును. అనఁగా ఒకటి మిగిలిన మేషరాశియనియు, రెండుమిగిలినచో వృషభమనియు, మూఁడుమిగిలెనేని మిథునమని యెంచి దానింబట్టి ఫలమూహించి వచింపవలెనుట.

### గ్రంథాంతరతాంబూలప్రశ్నక్రమము.

పర్ణక్రముకయోస్సంఖ్యాం త్రిగుణీకృత్య తద్ధ్రువమ్. 35
ఆహృత్య షడ్భిర్భాగం తత్కాలవిచ్ఛిష్ట సంఖ్యయా,
లాభం హానిం సుఖం దుఃఖం జీవనం మరణం క్రమాత్. 36
దక్షిణాం పృచ్ఛకానీతాం తామ్రం రూప్యం సువర్ణకం,
ఏకైకం గణయిత్వాథ ద్విగుణీకృత్య తద్ధ్రువమ్. 37

Scanned by CamScanner

నవభిర్భాగ మాహృత్య దైవజ్ఞ శ్శేషసంఖ్యయా,
సూర్యాదీన్ కేతుపర్యంతాన్ గ్రహాన్ సమ్యగ్వినిర్ణయేత్.

వక్కలాకులు ప్రత్యేకప్రత్యేకముగా లెక్కించి, ఆసంఖ్యల నొక్కటిగాఁజేర్చి, ఆమొత్తమును మూఁటిచేత నెచ్చించి, దాని నాఱుచేత భాగించినచో, మిగిలిన ౧-కి లాభము, ౨-కి హాని, ౩ మిగిలిన సుఖము, ౪ మిగిలిన దుఃఖము, ౫ మిగిలిన జీవనము, ౬ మిగిలిన మరణము. అని యిట్లు ఫలమును జెప్పఁదగినది. మఱియుఁ దాంబూలములోనితామ్రము, రజితము, సువర్ణము ఈవిధముగనుండుద్రవ్యమును, వెవ్వేరుగ లెక్కించి, రెంటిచేతగుణించి, తొమ్మిదిచేత భాగింప, మిగిలిన సంఖ్యచేత సూర్యాది గ్రహములను నిర్ణయించుకొనవలెను. ౧ మిగిలినచో సూర్యుఁడు, ౨ మిగిలెనేని చంద్రుఁడు, ౩ మిగిలిన నంగారకుఁడు, ౪ మిగిలినచో బుధుఁడు, ఇట్లు కేతువువరకు నిశ్చయించి ఫల మూహింపవలయును.

## కార్యసిద్ధ్యసిద్ధినిర్ణయము.

ఆరూఢప్రశ్నలగ్నేషు త్రికోణే కేంద్రకేపి వా,
గురు శ్శుక్రో బుధ శ్చంద్రః తత్ఫలం సఫలం భవేత్. 39

ఆరూఢలగ్నమునకు ౧-౪-౭-౧౦-౫-౯ ఈస్థానములయందు గురుశుక్ర బుధచంద్రులలోఁ గొందఱుగాని, లేక అందఱుగాని యుండిరేని కార్యానుకూల్యమగునని తెలియఁదగినది.

ప్రశ్నలగ్నాధిపో జీవశుక్రాభ్యాం సహితో యది,
వీక్షితో వా తదా కార్యం శీఘ్రమేవ ప్రసిధ్యతి. 40

ఆరూఢలగ్నాధిపతి, గురుశుక్రులతోఁగూడినం జూడఁబడినను, శీఘ్రముగఁ దలంచిన కార్య మగుననవలెను.

Scanned by CamScanner

ప్రశ్నలగ్నాధిపే లాభే కార్యస్థే లగ్నగేపివా,
గురుణాచైవ సంధృష్టే కార్యసిద్ధిర్న సంశయః. 41

ప్రశ్నలగ్నాధిపతి ౧౧-౧౦-౧ రాసులయందుండి గురువుచేతఁ జూడఁబడినచోఁ, దలంచినకార్య మతిశీఘ్రముగ నగును.

ప్రశ్నలగ్నాధిపగ కోణే లాభేశో లగ్నమాశ్రితః,
చంద్రేణ వీక్షితశ్చాపి కార్యసిద్ధిర్భవేద్ధ్రువమ్. 42

ప్రశ్నలగ్నాధిపతి త్రికోణస్థానములయందును, ఆరూఢలగ్నమునందు లాభస్థానాధిపతియు నుండి చంద్రునిచేతఁ జూడఁబడినచో, నెంచినఫలంపు సిద్ధియగును.

ప్రశ్నలగ్నాధిప స్సూర్యః కార్యస్థానగతో యది,
కార్యేశః ప్రశ్నలగ్నస్థః తత్కాలే నైవ సిధ్యతి. 43

ప్రశ్నలగ్నాధిపతి రవియై, కార్యస్థానముననుండి లగ్నాధిపతిగాని, కార్యస్థానాధిపతిగాని యుండినచోఁ దలంచినకార్యము సిద్ధియగును.

ప్రశ్నలగ్నం యది క్రూరదృష్టం పాపసమన్వితం,
తదీశః పాపసంధృష్ట యుక్తోవా కార్యహానిదః. 44

ఆరూఢలగ్నము, పాపగ్రహములతోఁగూడినం జూడఁబడినను, లగ్నాధిపతి పాపులతోఁగూడినం జూడబడినఁ గార్యహానియగును.

ప్రశ్నలగ్నాధిపో రాహుః శని స్వక్షేత్రసంస్థితః,
ద్వాదశే గురుశుక్రౌ చ కార్యహానిర్నసంశయః. 45

రాహువు లగ్నాధిపతియైయుండి, స్వక్షేత్రమునందు శనైశ్చరుఁడుండి, గురుశుక్రులు పండ్రెండవయింట నుండిరేని కార్యహానియగును.

Scanned by CamScanner

ప్రశ్నలగ్నం స్థిరం పాపశుభసంబంధవర్జితం,
అర్కపుత్రేణ సందృష్టం యది స్యా త్కార్యహానివత్. 46
ప్రథమం దృశ్యతే పశ్చా త్సంవత్సరవిళంబతః,
నియతం కార్యసిద్ధిస్స్యా దిత్యేవం నిర్దిశేద్బుధః. 47

ఆరూఢలగ్నము స్థిరరాశియైయుండి, పాపగ్రహ, శుభగ్రహములతోఁ గూడక, చూడఁబడకయుండి శనిచేతఁ జూడంబడినచోఁ, దలంచినకార్య మాదియందు ననుకూలముగాఁ దోఁపనీయక, యనంతర మొకసంవత్సరమునకుఁ దత్కార్యసిద్ధియగునని యెఱుంగునది.

ప్రశ్నలగ్నాధిపశ్చంద్రః కేంద్రకోణగతోఽపివా,
కార్యాధిపేన సందృష్టః ద్విదినే కార్యసిద్ధిదః. 48

లగ్నాధిపతి చంద్రుఁడై యుండి, కేంద్రకోణంబులనుండి కార్యస్థానాధిపతిచేతఁ జూడఁబడినచో, రెండుదినంబులకుఁ దలంచిన కార్య మగునని యెఱుంగునది.

ప్రశ్నలగ్నాధిపో భౌమః లాభస్థానగతోఽపివా,
చంద్రేణ వీక్షితస్స్యాచ్చే త్త్రిదినే కార్యసిద్ధిదః. 49

అంగారకుఁడు ప్రశ్నలగ్నాధిపతియై పదునొకొండవయింటఁ జంద్రునిచేఁ జూడఁబడుచుండినచో, మూఁడుదినంబులకుఁ దలంచిన కార్య మగునని యెంచునది.

ప్రశ్నలగ్నాధిపస్సౌమ్యః స్వర్క్ష స్వోచ్చ గతోఽపి వా,
భార్గవేన చ సందృష్టః కార్యం పంచదినే భవేత్. 50

బుధుఁడు లగ్నాధిపతియై స్వక్షేత్రోచ్చస్థానములయందు, శుక్రునిచేఁ జూడఁబడుచుండినచో నైదుదినములలోఁ గార్యసిద్ధి యగునని యెఱుంగునది.

Scanned by CamScanner

ప్రశ్నలగ్నాధిపే జీవే ధనస్థాన స్థితే యది,
రవిణా సంయుతే దృష్టే కార్యం నవదినే భవేత్. 51

గురువు లగ్నాధిపతియై రెండవయింట రవిచేతఁ జూడంబడినచోఁ దొమ్మిది దినంబులకుఁ గార్యసిద్ధి యగునని తెలియఁదగినది.

ప్రశ్నలగ్నాధిపశ్శుక్రః కార్యస్థానగతో యది,
బుధేన వీక్షితశ్చాపి ద్వాదశే కార్యసిద్ధిదః. 52

లగ్నాధిపతి శుక్రుఁడై, దశమకేంద్రమునందుండి, బుధునిచేతఁ జూడంబడెనేని కార్యము పండ్రెండుదినంబుల కగునని తెలియఁదగినది.

ప్రశ్నలగ్నాధిపో మందః త్రిషడాయ గతో యది,
శుక్రేణ సంయుతే దృష్టే త్రయోదశదినే ఫలమ్. 53

శనైశ్చరుఁ డారూఢ లగ్నాధిపతియై, 3-౬-౧౧ స్థానములయందు శుక్రునిచేఁ జూడంబడుచుండెనేని పదుమూఁడుదినములకు దెంచినకార్య మగునని తెలియఁదగినది.

## గ్రహములయొక్క జాతులు.

విప్రౌ శుక్ర గురూ ప్రోక్తౌ కుజార్కౌ క్షత్రియౌ బుధః,
ఇందుః వైశ్యౌ స్మృతౌ మ్లేచ్ఛౌ సైంహికేయ శనైశ్చరౌ.

గురుశుక్రులు బ్రాహ్మణజాతియనియు, సూర్యాంగారకులు క్షత్రియజాతియనియు, బుధచంద్రులు వైశ్యజాతియనియు, శనిరాహువులు మ్లేచ్ఛజాతియుంగాక, శూద్రాదిజాతులకు సంబంధించినవారని తెలియందగినది.

## జీవనిర్జీవప్రశ్నక్రమము.

ప్రశ్నాక్షరం ద్విగుణితం తత్కాల ఘటికాన్వితం,
హృత్వా ద్వాదశభి శ్శేషై ర్జీవనిర్జీవచింతనమ్. 55

Scanned by CamScanner

ప్రశ్నాక్షరములను లెక్కచేసి, ఆసంఖ్యను రెట్టించి, ఆప్రశ్నకాలము యొక్క గడియలను జేర్చి ఆంతయునుకూర్చి పండ్రెండుచేత భాగించినచో, మిగిలిన సంఖ్యవలన జీవనిర్జీవచింతలు తెలియనగును.

## జీవనిర్జీవచింతాక్రమము.

రామ బాణ రసా నాగ నంది రుద్రైశ్చ జీవతి,
రూప పక్ష యుగం సప్త దశ భాను ర్న జీవతి. 56

రామ-3, బాణ-౫, రస=౬, నాగ=౮, నంది=౯, రుద్ర=౧౧. ఈసంఖ్యలు "ప్రశ్నాక్షరం ద్విగుణితం" అను శ్లోకమునందుఁ జెప్పఁబడిన ప్రకారము భాగింపఁగా, "రామ, బాణ" యనుసంఖ్యలు మిగిలినచో జీవ చింతయని యెఱుంగునది. అనంతరము, రూప=౧, పక్ష=౨, యుగ=౪, సప్త=౭, దశ=౧౦, భాను=౧౨. ఈసంఖ్యలు మిగిలినపక్షమున నిర్జీవచింతయని తెలియఁదగినది.

ద్విపాదా భార్గవగురూ భౌమార్కౌ చ చతుష్పదౌ,
పక్షిణౌ బుధసౌరీచ చంద్రరాహూ సరీసృపౌ. 57

గురుశుక్రులు ద్విపాదజంతువులకును, సూర్యాంగారకులు చతుష్పా జ్జంతువులకును, బుధశనులు పక్షులకును, చంద్రరాహువులు సర్పాదులకు నధి పతులగుటంజేసి, ఆయాచింతలం బరీక్షించి వచింపవలెననుట.

మందేందు రాహగ భౌమాస్యుః ధాతు స్సవిత్ర భార్గవౌ,
మూలస్య జీవ సౌమ్యస్య జీవం ప్రాహుర్మహర్షయః. 58

శని చంద్ర రాహువులు ధాతుచింతలకును, సూర్యశుక్రులు మూల చింతలకును, గురుబుధులు జీవచింతలకును, అధిపత్యము గల్గినవారై యుండుటం జేసి అట్టి చింతలు గల్గించువారని మహర్షులవలనఁ జెప్పఁబడినది.

Scanned by CamScanner

### స్వర్ణాదిధాతుచింతాగ్రహక్రమము.

శుక్రే చంద్రేచ రజతం బుధే స్వర్ణం సమీరితం,
గురౌ రత్నమయం హైమ సూర్యే మౌక్తికముచ్యతే. 59
భౌమే త్రపు శనౌ లోహం భుజంగాస్థి వినిర్దిశేత్,

చంద్రశుక్రులు రజతకారకులనియు, బుధుఁడు స్వర్ణకారకుండనియు, గురువు స్వర్ణరత్నకారకుండనియు, సూర్యుఁడు మౌక్తికకారకుండనియు, అంగారకుండు త్రపుకారకుండనియు (త్రపు = ఉక్కు, సీసము), శనైశ్చరుఁడు లోహకారకుఁడనియును (లోహము = ఇనుములోఁజేరినవి), రాహువు, అస్థికారకుండనియు (అస్థి = ఎముకలు), ఇట్లు గ్రహకారకత్వము నిర్ణయించుకొని ఫలము చెప్పఁదగినది..

### భూతభవిష్య ద్వర్తమానకాల కార్యాకార్యస్థితిక్రమము.

అతీతం చింతయే ద్భావా ద్వర్తమానంచ లగ్నతః. 60
అంశా ద్భవిష్య ద్వృత్తం చ కార్యాకార్య స్థితింగ్రహాత్,

తద్భావాది భావంబులచేత భూతకాల విషయమును, లగ్నముచేత వర్తమాన విషయమును, అంశవలన భవిష్యద్విషయమును గ్రహములచేఁ గార్యాకార్యస్థితుల నెఱుంగఁ దగినది.

ఉదయాద్యాదిభావానాం అధిపాన్ చింతయేత్తతః. 61
తద స్వాంశాధిపో యస్మి న్నానాభావే విచారయేత్,

మొట్టమొదట, ఉదయాదిభావాధిపతులం దెలిసికొని అనంతర మంశాధిపతులం గన్పట్టి, ఆయంశాధిపతు లేయేభావములయందు నుందురో ఆభావంబు నెఱింగి ప్రకృతకార్యమును నిర్ణయించి వచింపవలయును.

భావశ్చ కార్యరూపో యః తల్లగ్నాధిపతిశ్చ యః. 62
యద్భావే తేన సంద్రుష్టః సర్వం ద్రుష్ట్వా విచింతయేత్,

Scanned by CamScanner

భావము, కార్యము, భావకార్యస్థానాధిపతులు, భావాదివీక్షణములు చక్కఁగ నిర్ణయించి ఫలము చెప్పఁదగినది.

భావా స్వభావ లగ్నాచ్చ స్వరూపం చింతయే త్తతః. 63
తద్ద్వీక్ష్యగ్రహయో రాత్మా యత్కార్యం చార్యతేసమః,

భావలగ్నమును, దానిస్వభావమును, గమనించి, పిదప కార్యస్వరూపము తెలిసి గ్రహభావమునుబట్టి కార్యమును జెప్పఁదగినది.

## మేషాదిద్వాదశ రాసులయొక్క ఫలము.

### మేషరాశిఫలము.

అజో యదిప్రశ్నలగ్నం వ్యవహారభయం భవేత్. 64
క్షేత్రస్య కలహం ప్రాహుః బంధుశత్రుసమాగమం,

ప్రశ్నలగ్నము మేషరాశియైనచో, వ్యవహారభయమును, భూవిషయమైన కలహమును, బంధువులు, శత్రువులు, వీరిసమాగమమును గలుగునని వచింపఁదగినది.

### వృషభరాశిఫలము.

వృషో యది ప్రశ్నలగ్నం స్త్రీమూలం జీవనం తథా. 65
చతుష్పా జ్జంతుచింతా చ శుభం ప్రశ్నఫలం భవేత్,

ప్రశ్నలగ్నము వృషభమయ్యేనేని, స్త్రీమూలకముగ జీవనమును, చతుష్పద జంతుచింతయును, శుభమును గల్గును.

### మిథునరాశిఫలము.

మిథునం ప్రశ్నలగ్నంచే ద్ద్వంద్వ వ్యాపార చింతనమ్. 66
మిత్రద్రోహంచ లాభంచ బంధువైరం మహద్భయం,



Scanned by CamScanner

మిథునము ప్రశ్నలగ్నమైనచో, రెండువిధములగు వ్యాపారమును, మిత్ర ద్రోహమును, లాభమును, బంధువైరమును, అధికభయమును గలుగు చింతయని చెప్పఁదగినది.

### కటకరాశిఫలము.

కటకం ప్రశ్నలగ్నంచే ద్బంధు దాయాది మూలకమ్. 67
స్త్రీమూలం వ్యవహారంచ విప్రమూలా ద్ధనక్షయం,

కటకము ప్రశ్నలగ్నమయ్యేనేని, చుట్టములు, దాయాదులు, స్త్రీ మూలకమగు వ్యవహారము, బ్రాహ్మణులవలన ధనవ్యయము గల్గుచింతయని చెప్పఁదగినది.

### సింహరాశిఫలము.

సింహో యది ప్రశ్నలగ్నం వ్యవహారస్య చింతనమ్. 68
రాజద్వారే భయం తత్ర క్షేత్రమూలా ద్ధనక్షయం,

సింహలగ్నం బైనచో, రాజద్వారమునందు భయము, వ్యవహారము, భూవిషయమునందు ధనవ్యయము గల్గునని తెలియఁదగినది.

### కన్యారాశిఫలము.

కన్యా యది ప్రశ్నలగ్నం స్వకార్యద్రోహచింతనమ్. 69
వ్యత్యస్తగణనం చైవ సవ్యాసవ్యం వినిర్దిశేత్,

కన్యయందు స్వకార్యద్రోహము, వ్యత్యస్తముగ గణనము నేయుట, అనుకూల ప్రతికూలముగ నుండుట గల్గును.

### తులారాశిఫలము.

తులాలగ్నం యది ప్రశ్నః స్త్రీమూల శుభచింతనమ్. 70
భూమి భూషణ లాభస్య చింతేత్యేవం వినిర్ణయః,

Scanned by CamScanner

తులాలగ్నమునందు స్త్రీమూలకముగ శుభము, భూమి, భూషణములు గల చింతయని చెప్పఁదగినది.

## వృశ్చికరాశిఫలము.

వృశ్చికం ప్రశ్నలగ్నం చేద్దేహజాడ్యం మనోవ్యథా. 71
దుఃఖం జీవనహానించ నిర్దిశేద్దైవచింతకః,

వృశ్చికము ప్రశ్నలగ్నమై యుండినచో, దేహజాడ్య, మనోవ్యాధి దుఃఖములును, జీవనహానియును గలచింత యనవలెను.

## ధనూరాశిఫలము.

Dr. M. RK

ప్రశ్నలగ్నం యదా చాపః బంధుమిత్రవిచింతనమ్. 72
ధనచింతా చ వక్తవ్యా ప్రశ్నకాలేపి సిద్ధిదా,

ధనుస్సునందుఁ బ్రశ్న చేసినచో, బంధువులు, స్నేహితులు, ధనము ఈ చింతగల విషయముగనుక శీఘ్రముగఁ గార్యసిద్ధియగునని తెల్పవలయును.

## మకరరాశిఫలము.

ద్రవ్యహానిం మనోవ్యాధిం జీవనోపాయమూలకమ్. 73
వ్యవహారవిచింతా చ మృగలగ్నే వినిర్దిశేత్,

మకరలగ్నంబునందు ద్రవ్యహాని, మనోవ్యాధి, జీవనోపాయము, వ్యవహారము గలచింతయని చెప్పఁదగినది.

## కుంభరాశిఫలము.

మృతివార్తా చోరభయం యాత్రా దేహరుజా భయమ్. 74
ప్రశ్నలగ్నే యది ఘటః తదైవం పరిచింతయేత్,

Scanned by CamScanner

కుంభలగ్నంబైన మరణవార్తాశ్రవణము, చోరభయము, యాత్రయు, రోగభయము గలదని చెప్పఁదగినది.

## మీనరాశిఫలము.

యది మీనం ప్రశ్నలగ్నం ధనధాన్య విచింతనమ్. 75
పశుసస్యాది చింతాచ వక్తవ్యా శాస్త్రవేదిభిః,

ప్రశ్నలగ్నము మీనంబైనచో ధనధాన్యాదులు, పశువులు, పంటపైరులు గలచింతయని వచింపఁదగినది.

{ ప్రశ్నలగ్నమునకు, ధన, భూమి, విద్యా, శత్రు, యుద్ధ, దేవాలయ, లాభ, భోగ, భావాదులు నిర్ణయించి చెప్పఁదగిన క్రమము. }

## లగ్నమునకు ద్వితీయస్థానవిషయము.

మణి ర్ముక్తాఫలం స్వర్ణం రత్న ధాతుకదంబకమ్. 76
యానికానిచ సర్వాణి ధనస్థానాద్వినిర్ణయః,

ప్రశ్నలగ్నాధి రెండవస్థానమునకు మణులు, ముత్తెములు, బంగారము, రత్నములు, రజతాదిధాతువులుఁగలఫలము చెప్పఁదగినది.

## చతుర్థస్థానభావము.

వారికా క్షేత్ర మంత్రాది గ్రహౌషధ నిధీనివా. 77
వివాహాదిప్రవేశంచ పశ్యే త్పాతాళతో బుధః,

ప్రశ్నలగ్నమునకు నాల్గవస్థానముంబట్టి, యుదకము, భూమి, మంత్ర తంత్రౌషధములు, గ్రహములు, వివాహ గృహప్రవేశాదులు వచింపఁదగినది.

## పంచమస్థానభావము.

గర్భాఽపత్యాదినేయానాం మంత్రసంధాన యోరపి. 78
విద్యాబుద్ధి ప్రబంధానాం సుతస్థాన నిరీక్షణం,

Scanned by CamScanner

లగ్నమునకు పైదనయింటింబట్టి గర్భము, పుత్రులు, మంత్రపునశ్చ రణము, విద్యయు, బుద్ధి, గ్రంథరచనము మున్నగునవి చెప్పఁదగినది.

## షష్ఠస్థానభావము.

నాభీ రిపు రస గ్రామ గావోష్ట్ర క్రూరకర్మణామ్. 79
కూపోదకాదిశంకానాం రిపుస్థాన నిరీక్షణం,

ఆఱవయింటింబట్టి, నాభి, శత్రువులు, షడ్రసములు, గ్రామము, పశువులు, ఒంటెలు, క్రూరజంతువులు, క్రూరకార్యములు, బావులు, ఉదకము వీనిం జెప్పఁదగినది.

## సప్తమస్థానభావము.

వాణిజ్యం వ్యవహారంచ వివాహంచ సముంషలైః. 80
గమాగమా కళత్రాణి పశ్యేత్ప్రాజ్ఞః కళత్రతః,

వర్తకము, వ్యవహారము, గమనాగమనములు, భార్యా, కార్యసిద్ధి వీని యేడవయింటింబట్టి చెప్పఁదగినది.

## అష్టమస్థానభావము.

ఉత్తరాయణవైషమ్యే దుష్టశాత్రవసంకటే. 81
నష్టదృష్టే రణే యుద్ధం రంధ్రస్థాన నిరీక్షణం,

ఉత్తరదేశగమనము, దుష్టశత్రు సంకటము, ద్రవ్యనష్టము, యుద్ధ శష్టము ఇవి చెప్పఁదగినది.

## నవమస్థానభావము.

వాపీ కూప తటాకాది దేవాలయ గృహాణి చ. 82
దీక్షా యాత్ర మఠం ధర్మం ధర్మాచ్చింత్యంచ కీర్తయేత్,

Scanned by CamScanner

ప్రశ్నలగ్నా న్నవమస్థానమునఁబట్టి, నడబావి, బావి, చెఱువులు, దేవాలయము, గృహములు, దీక్ష, యాత్ర, మఠము, ధర్మము, ఇత్యాదులు చెప్పఁదగినవి.

## దశమస్థానభావము.

"ప్రశ్నలగ్నమునకు దశమస్థానమునుబట్టి, వ్యాపారము, గొప్పవారిస్నేహము, గంగాస్నానము, మానము, కులశీలాదులు, కార్యసంధానము, రాజసమ్మానము, ప్రభుదర్శనము, సాధుజనరక్షణము, పరోపకార్యాదులు, పురాణశ్రవణాదులు నిర్ణయించి వచింపఁదగినది." (ఈదశమస్థానభావము గ్రంథమందుఁ జెప్పకుండుటంజేసి, 'ఆరూఢ క్రమార్ణవ' మను గ్రంథముననుండి యిచ్చట నాచే వ్రాయఁబడినది. ఈభావములలో తృతీయస్థానమునుగూడఁ జెప్పనికారణము తెలియలేదు.)

## ఏకాదశస్థానభావము.

గజాశ్వ యాన పాత్రాణి శయ్యా కాంచన కన్యకాః. 83
విద్యా ద్విదోర్యదయేలాభం లాభస్థాన నిరీక్షణాత్,

లగ్నమునకుఁ బదునొకండవయింటింబట్టి, గుఱ్ఱములు, ఏనుఁగులు, వైనము, పాత్రలు, పడక, బంగారము, కన్యకలు, విద్యవలన గల్గులాభములు చెప్పఁదగినది.

## ద్వాదశస్థానభావము.

త్యాగ భోగ వివాహాదౌ కృష్టంచ కృషికర్మసు. 84
వ్యయస్థానేన సర్వేషు విద్యాద్విద్యాంచ నిర్ణయః,

త్యాగము, భోగము, వివాహము, కృషి, విద్యా, మోక్షకార్యములు ఇవి లగ్నమునకు పండ్రెండవయింటింబట్టి చెప్పఁదగినది.

## ప్ర శ్న చ క్ర ము.

| | | | |
|---|---|---|---|
| ౯ | ౧౨ | ౭ | ౩౩ |
| ౨౭ | ౬౦ | ౩౦ | ౧౬ |
| ౧౪ | ౩ | ౫౬ | ౪ |
| ౮ | ౬ | ౫ | ౨ |

షోడశారయుతం చక్రం విలిఖ్య చతురశ్రకమ్. 85
తత్ర సంఖ్యాం లిఖేద్ధీమాన్వక్ష్యమాణాన్యథాక్రమం,
ద్వీపార్క సాగరా మర్త్యభవర్షా స్థితి భూమిపాః. 86
మన్వగ్ని దేశ నిగమ దిక్పాస్త్రేంద్రియబాహవః,
పృష్టోరిష్టం ద్విగుణితం కోష్ఠాంకం భానుసంయుతమ్. 87
సప్తభి ర్భాగ మాహృత్య తత్రశిష్టం ఫలం భవేత్,
శేష మేకం త్రికంవాపి భవే త్కార్యం ప్రయాసతః. 88
ద్వి చతుష్క యుతం కార్యం అనాయాసేన సిధ్యతి,
పంచ షష్ఠయుతంవాపి తత్క్షణేన ఫలం భవేత్. 89
సప్తసంఖ్యా భవేచ్ఛేషం కార్యహానిశ్చ జాయతే,

Scanned by CamScanner

అనఁగా, పదారిండ్లుగల చక్రంబును (చతురశ్రకం = చచ్చౌకముగా) వ్రాసి, ఆయిండ్లయందు, శ్లోకమునందుఁ జెప్పఁబడిన సంఖ్యలను బాగుగ శాస్త్రవేత్తగనుండువాఁడు లిఖించ వలయును. అదెట్లనఁగా, ద్వీప = ౯, అర్క = ౧౨, సాగర = ౭, అమర్త్య = ౩౩, భ = ౨౭, వర్ణా = ౬౦, తిథి = ౩౦, భూమిపాః = ౧౬, మనువు = ౧౪, అగ్ని = ౩, దేశ = ౫౬, నిగమ = ౪, దిక్ = ౮, శాస్త్ర = ౬, ఇంద్రియ = ౫, బాహు = ౨, ఇట్లు లిఖించి, పృచ్ఛకుని అవక్రమునం దొకసంఖ్యను జూపమనవలెను. అట్లాపృచ్ఛకుఁడు చూపిన సంఖ్యను రెండుచే గుణించి, మొత్తముచేసి, ఆమొత్తములోఁ బండ్రెండు (౧౨) సంఖ్యను జేర్చి, యేడుతోఁ ద్రోసివేయఁగా, మిగిలిన సంఖ్యనుబట్టి ఫలము చెప్పఁదగినది. అందులో,౧-౩-మిగిలినచోఁ దలంచినకార్యము ప్రయాసవలన నగునని చెప్పఁదగినది. ౨-౪-మిగిలెనేని సులభముగ నెంచినకార్య మనుకూలమగునని చెప్పవలయును. ౫-౬-మిగిలినపక్షంబున తత్క్షణమున నెంచినకార్యమగునని చెప్పవలయును. ౭-మిగిలెనేని కార్యము సిద్ధింపదని వచింపవలయును.

### భోజనద్రవ్యాదినిర్ణయము.

కథయామి విశేషేణ భుక్తిద్రవ్యస్య నిర్ణయమ్. 90
పాకభాండాని భక్తాని వ్యంజనాని రసాస్తథా,
సహాభోక్తా భోజనాది తదా తత్స్నేహినోరిపూన్. 91
మేషరాశౌ భవేచ్ఛాగం వృషభే గవ్యముచ్యతే,
ధను ర్మిథున సింహేషు మత్స్య మాంసాది నిర్ణయః. 92
నక్రాళి కర్కి మీనేషు పరిపక్వఫలాధికం,
తులా కన్యా ఘటేష్వేవం మాంద్యయుక్త పదార్థకమ్. 93
భానౌ తిక్తకటు క్షారం మిశ్రభోజనముచ్యతే,
ఉష్ణాన్నం క్షౌద్రసంయుక్తం భూమిపుత్రస్య భోజనమ్. 94
భర్జితా న్యపదంశాది సౌమ్యస్యాహు ర్మనీషిణః,

Scanned by CamScanner

పాయసాన్నం ఘృతయుతం గురో ర్భోజన మాదిశేత్. 95
సతైలం కోద్రవాన్నంచ భవేన్మందస్య భోజనం,
యూషంచ రాహుకేత్వోశ్చ రసవర్గ ముదాహృతమ్. 96
జీవస్య మాషవటకం సూపమిశ్రంతు భోజనం,
చంద్రస్య కందప్రసవ మత్స్యాద్యై ర్భోజనం భవేత్. 97
క్షౌద్రాపూప పయోదుగ్ధ వ్యంజనం భోజనం భృగోః,
ఓజరాశౌ పాపదృష్టే తృష్ణాభోజన ముచ్యతే. 98
సమరాశౌ మందదృష్టే భుక్త్వల్పం పాపవీక్షితే,
శుభపాపసమాలోకే పురాణాన్నం క్షుధార్తితః. 99
ఆర్ద్రాకరౌ మాంసభుక్తంస్యా దుశనాశ్చంద్రభోగినా,
నవనీత ఘృత క్షీర దధిభి ర్భోజనం భవేత్. 100
జలరాశిషు పాపేషు సౌమ్యానా మిత రేషుచ,
సతైలం భోజనం బ్రూయా దితి జ్ఞాత్వా విచక్షణః. 101

భోజనద్రవ్యము, పాకపాత్రములు, శాకములు, ఆమ్లాదిరసములు కూడా భుజించువారును, వారిలో శత్రుమిత్రత్వములు మున్నగునవి వివరీకరించుచున్నాను; ఎట్లనగా, మేషము ప్రశ్నలగ్నంబయినచో మేఁకపాలు పెరుఁగులోఁ గూడినది భోజనమనియు, వృషభమయ్యోనేని ఆవుపాలు పెరుఁగులోఁ గూడినభోజనమును, ధనుస్సు, మిథునము, సింహము, ఈరాసులలో, మత్స్యమాంసాదుల భోజనమనియు, మకర, వృశ్చిక, కటక మీనంబులైనచో బాగుగఁ బండినపండ్లు తినుట యనియు, తులా, కన్యా, కుంభములయ్యోనేని వాతపదార్థభోజనమనియు నెఱుంగునది.

మఱియు, వారూఢరాశియందు సూర్యుఁడుండినచో నుప్పు కారము చేదులోఁగూడిన పదార్థ భోజన మనియును, అంగారకుఁడుండినఁ గొంచెము తేపోఁగూడిన యుష్ణపదార్థ భోజనమనియు, బుధుఁడుండెనేని వేయించఁ

బడిన కూరలుమున్నగు పదార్థభోజనమరియు, గురువుండినచోఁ బాయసాన్నా దులును, ఘృతపక్వపదార్థాదులు భోజనమనియు, శనియుండెనేని నువ్వులతోఁ గూడిన యన్నాదులును, గోధుమ, లారెకెలు, రాగులుతోఁగూడిన పదార్థ భోజనమును, రాహుకేతువు లుండిరేని రసవర్గాది పదార్థములుగాక, గంజి, * అన్నోదకము, విషపదార్థాదులు భోజనమనియును జెప్పఁదగినది.

ఆదియునుంగాక, లగ్నమునందు బృహస్పతి సబలుఁడై యుండెనేని మినుములు, పప్పు, మిరియాలుతోఁ గూడినవడలు, పాయసాన్నాదులు భోజనంబనియు, చంద్రుఁడుండినచో కందమూలాదులును, మత్స్యాదులతోఁ గూడిన మాంసపదార్థ భోజనమనియు, శుక్రుఁడుండెనేని పాలు, పెరుఁగు, తేనె, పలువిధములగుకూరలు, కొంచెము కల్లుతోఁజేరిన పదార్థములు భోజన మనియు నెఱుంగవలయును.

మఱియు నారూఢలగ్న మోజరాశియై, ఆరాశిని శుభగ్రహంబులు చూచిరేని, ఆఁకలిచేత భోజనము చేయఁబడుననియును, సమరాశియై శని యుండినం జూడంబడినను, అల్పభోజనముచేయుటగాక, మనశ్చింతతో నుండు నని చెప్పఁదగినది. ఆరాశిని యనేక పాపగ్రహములు చూచిరేని, ఆఁకలికాలమునం జల్లారినట్టి యన్నాదులు భుజింపఁబడుననియు, సూర్యాంగారకులు చేరి యారాశియందుండినను, జూడఁబడినను ఆఁకలికాలంబునఁ, జల్లారిన మాంసాది పదార్థములు భుజింపఁబడు ననియు, చంద్ర శుక్ర రాహువులు చేరియుండిన నారాశినిచూచినను, పాలు, పెరుఁగు, తేనెతోఁ గూడినపదార్థభోజన మనియు, ఆరూఢలగ్నము జలరాశియై యుండినచో, నందుఁ బాపగ్రహంబు లుండినను, జూచినను, తిలాన్నాదిపదార్థభోజనము గల్గునని చెప్పఁదగినది.

## అంగస్పర్శప్రశ్నలక్షణము.

ఆదిత్యో మూర్ధ్ని దూతస్య సోమశ్చ ముఖమండలే,
కుజః కంఠే బుధో వామే దక్షిణే దేవపూజితః. 102

* అన్నోదకము=కూటినీళ్లు.

హృదయే దైత్యమంత్రీచ బాహ్వోశ్చ రవిపుత్రకః,
పాదయోః రాహుకేతూచ ఇత్యేవం దూతలక్షణమ్. 103

ప్రశ్న నడుగవచ్చినవాఁడు, తనచేతులతో దేహమునందలి యేయంగమును తాకినానో, ఆయంగమునకు నధిపతి యేగ్రహమో, అట్టిగ్రహకారకత్వమునుబట్టి లగ్నము నిశ్చయించుకొని వక్ష్యమాణ ఫలాఫలంబులు వచింపఁదగినది.

ఎట్లనఁగా, సూర్యుఁడు శిరంబునందును, చంద్రుఁడు ముఖమునందును, కుజుఁడు కంఠమునందును, బుధుఁ డెడమపార్శ్వమునందును, గురువు కుడిపార్శ్వమునందును, శుక్రుఁడు ఱొమ్మునందును, శనైశ్చరుండు చేతులయందును, రాహుకేతువులు పాదములయందు నుండుటంజేసి, పైప్రాసియుండు ప్రకార మూహించవలయును.

## ప్రశ్నలు.

(౧) దేశాంతరస్థప్రశ్నః—

రౌద్రనక్షత్ర మారభ్య యావచ్చ ప్రశ్నతారకా,
గణయిత్వాతు తాం సంఖ్యాం సప్తభిర్భాగమాహరేత్
దూరస్థితస్యాగమనం ప్రవదేచ్ఛిష్టసంఖ్యయా,
ఏకేన శ్రూయతే వార్తా ద్వితీయే తత్రతిష్ఠతి. 105
తృతీయే మధ్యమార్గేచ చతుర్థే గృహ మాగతః,
పంచమే దూరమార్గస్థః షష్ఠేచ వ్యాధిపీడితః. 106
సప్తమే మరణం చ స్యాదిత్యేతత్ప్రశ్నలక్షణం,

ప్రశ్న నడుగవచ్చినవానిని (౨౭) సంఖ్యలలోఁగా నొకసంఖ్యను చెప్పుమనవలయును. అతఁడు చెప్పినట్టి సంఖ్యనుబట్టి, అశ్విన్యాదిగా నిరువదేడు నక్షత్రములలో నెన్నవనక్షత్ర మగుచున్నదో, ఆనక్షత్రమువఱకు, ఆర్ద్రానక్షత్రము మొదలుగా నెంచి మొత్తముచేసి, యేడుచే భాగింపఁగా, ౧ మిగిలి

నచో దూరదేశమునుండి సమాచారముగాని, మనుష్యుఁడుగాని వచ్చునని యును, ౨ మిగిలెనేని దేశాంతరమున కేగినవాఁ డచ్చట యున్నాఁడనియు, ౩ మిగిలినచో మార్గమధ్యలో నున్నాఁ డనియు, ౪ మిగిలెనేని యింటికివచ్చి చేరినాఁడనియు, ౫ మిగిలిన నతిదూరమార్గమున నున్నాఁడనియు, ౬ మిగిలిన పక్షమునఁ బోయినచోట వ్యాధిబాధితుఁడై యున్నాఁడనియు, ౭ మిగిలినచో మృతినొందినాఁడనియుఁ జెప్పఁదగినది.

### మఱియొకవిధముగఁ బ్రశ్న చెప్పునట్టి క్రమము.

కృత్తికర్క్షం సమారభ్య యావచ్చ ప్రశ్నతారకా. 107
గణయిత్వాతు తాం సంఖ్యాం సప్తభిర్భాగమాహరేత్,
తచ్ఛేషేణ వదేద్ధీమా నాగమం దూరవర్తినః. 108
ఏకస్మి న్నవశిష్టేతు నర స్తత్రైవ తిష్ఠతి,
ద్వితీయే శీఘ్రమాగచ్ఛే త్తృతీయే నిర్గమోన్ముఖః. 109
చతుర్థే సద్యఆగచ్ఛే దాలస్యం పంచమేభవేత్,
షష్ఠేతు రోగపీడ స్స్యా త్సప్తమే యత్నవాన్ స్థితః. 110
ఏవంతు సమ్యగాలోచ్య ఫలం బ్రూయాద్విచక్షణః,

ఇదివఱకు చెప్పియుండు ప్రకారము, ప్రశ్న నడుగవచ్చినవానిని నక్షత్ర సంఖ్యలో నొకసంఖ్యను జెప్పుమని, ఆచెప్పినసంఖ్యకు నేర్పడు నక్షత్రమువఱకు, కృత్తికానక్షత్రము మొదలుగ లెక్కించి, ఆసంఖ్య నేడుచేత భాగించినచో, ౧ మిగిలెనేని పోయినవాఁ డంతే యున్నాఁడనియు, ౨ మిగిలినచో శీఘ్రముగ వచ్చువాఁడనియు, ౩ మిగిలెనేని పైనపై రాఁబోవు చున్నాఁడనియు, ౪ మిగిలిన నింకఁగొంతసేపునకు వచ్చుననియు, ౫ మిగిలిన నాలస్యముగ వచ్చుననియు, ౬ మిగిలినచో రోగపీడచే నున్నాఁడనియు, ౭ మిగిలినపక్షమునఁ బ్రయాణప్రయత్నములో నున్నాఁడనియుఁ జెప్పఁదగినది.

Scanned by CamScanner

(౨) ఆయుః ప్రశ్నః—

తిథివారం చ నక్షత్రం యోగంచ కరణానిచ,
చైత్రాదికాన్ తథా మాసాన్ వత్సరాన్ ప్రభవాదికాన్.
మేషాదికాన్ తథారాశిం తత్కాలాంతం యథాక్రమం,
గణయిత్వాతు తాం సంఖ్యా మేకీకృత్య విచక్షణః. 112
సప్తభి ర్గుణయిత్వా తాం విభజేచ్ఛతసంఖ్యయా,
ఆయుఃప్రమాణకాలంతు ప్రవదేచ్ఛిష్టసంఖ్యయా. 113

అనఁగాఁ బృచ్ఛకుఁడు, ప్రశ్ననడుగు కాలమునందు నేసంవత్సరమో, ప్రభవసంవత్సరాదిగ నాసంవత్సరమువఱ కైనసంఖ్యనున్ను, ప్రశ్నకాలమునం దే మాసమో, చైత్రాదిమాసమువఱ కైనమాససంఖ్యనున్ను, ఇట్లు తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణములకు నేర్పడుసంఖ్యనున్ను ప్రశ్న నడుగు కాలమున నేర్పడురాశింబట్టి మేషాదిగ నేర్పడురాశిసంఖ్యనున్ను మొత్తముచేసి, యేడింటిచేతఁ హెంచి, నూటిచేత భాగింపఁగా, మిగిలినట్టి సంఖ్యా మొత్త మాయుఃప్రమాణమని చెప్పఁదగినది.

(3) నిధిప్రశ్నః—

ప్రశ్నలగ్నా ద్ద్వితీయం చే ద్భవనం దైత్యమంత్రిణః,
చంద్రస్యక్షేత్ర మథవా తత్ర శీతాంశుభార్గవౌ. 114
తత్రైవ సహితౌ స్యాతాం వసుధాంతర్గతం వసు,
తావేవ చంద్రభృగుజౌ సహితౌ వా విలోకితౌ. 115
వసుధాత్మజరాహుభ్యాం తత్ప్రాప్తి ర్నైవవిద్యతే,
ఆరూఢాచ్చ చతుర్థంతు భవనం శశినోయది. 116
తత్ర శీతాంశు ధిషణౌ వర్తేతే సహితౌ తథా,
వసుంధరాగతం స్వర్ణం పాపదృష్టౌ న సిధ్యతి. 117

Scanned by CamScanner

ప్రశ్నలగ్నా చ్చతుర్థేతు పాపా ఏవగ్రహాస్థితాః,
శుభాలోకనహీనాశ్చే త్పిశాచ భయముల్బణమ్. 118
భవేత్కష్టంచ సుమహ త్కదాచిత్తు ఖనిభ్రమః,
ధనాశయా చవివిధా జాయంతే విపదోభృశమ్. 119
ప్రశ్నలగ్నా ద్ద్వితీయంచ చతుర్థం శశినోగృహం,
శుక్రస్యక్షేత్ర మధవా తత్ర చంద్రసితౌ యది 120
గురుణా వీక్షితౌ పాపసంబంధాలోకవర్జితౌ,
స్వచ్ఛస్వర్ణశలాకాశ్చ రత్నైశ్చ వివిధైస్సహ. 121
ప్రాప్యంతే సర్వథాప్యేవమీశ్వరేణ సమీరితం,

ప్రశ్నలగ్నమునకు ధనస్థాన మగురెండవయిల్లు తులావృషభకటకం బులై, అందు నారాశ్యధిపతు లుండిరేని తలంచినచోట ధనంబున్నదనియు, నారాశ్యధిపతులగు చంద్రశుక్రులు కుజరాహువులతోఁ గూడినం జూడఁ బడిన నచ్చటిధనము లభింపదనియును, లగ్నమునకుఁజతుర్థస్థానము చంద్ర క్షేత్రమై, యందు గురుచంద్రు లుండిరేని నిస్సందేహములోఁ దలంచిన భూమి యందు ధనం బున్నదనియు, ఆగురుచంద్రులకుఁ బాపగ్రహదృష్టికల్గినం గూడియుండిన నాధనంబు లభింపదనియు, ఆచతుర్థస్థానమునకు నాల్గవయింట గురుచంద్రులులేకుండ పాపగ్రహంబు లుండిరేని, శుభగ్రహములు చూడ కుండిరేని ఆధనముండుచోట పిశాచభయమును, తన్మూలకముగ నధికకష్టము, ప్రాణాపదయు, నందు ధనమున్నదని యధికభ్రమయుఁగల్గును. ప్రశ్నలగ్నము నకు ౨-౪ ఈసంఖ్యలుగల రాసులు చంద్రశుక్రులక్షేత్రములై, యందు నొకరాశి చంద్రశుక్రులకు నుచ్చరాశియైయుండి, పాపగ్రహములచేఁ జూడఁ బడక గురువుచేఁ జూడఁబడిరేని తలంచినచోట రత్నములును, బంగరుకడ్డీను గలవనియు, లభించుననియుం నీశ్వరునిచేత జెప్పఁబడిన దనియర్థము.

(४) పశుప్రశ్న:—

ఆరూఢే మేషరాశౌతు పూర్వస్యాం దిశి వర్తతే. 122
వృషభే దక్షిణస్యాంచ వారుణ్యాం మిథునే భవేత్,
దిశ్యుత్తరస్యాం కటకే చాగ్నేయ్యాం సింహచాపయోః.
కన్యాయాం మకరే వాపి నైఋత్యాందిశి కీర్తితం,
కుంభే వాపి తులాయాంవా వాయవ్యాందిశి తద్భవేత్.
ఆరూఢే వృశ్చికే మీనే వైశాన్యాందిశి కీర్తితం,
పశ్వాదీనాం వినష్టానాం ఏవం స్థానం సమాచరేత్. 125

ప్రశ్నలగ్నము మేషమైనచో, నదుగుపట్టి పశుజంతువులు తూర్పు దిక్కునంగలవని చెప్పవలయును. వృషభమయ్యేనేని దక్షిణమునం గలవనియు, మిథునంబయినం బడమటదిక్కున నున్నవనియు, కటకమునను నుత్తరమున నున్నవనియు, సింహమయ్యేనేని ధనుస్సుగానుండెనేని ఆగ్నేయదిశనున్న వనియు, కన్యామకరము లైనచో నైఋతిదిశ నున్నవనియు, తులాకుంభము లుగ నుండెనేని వాయుదిశ నున్నవనియు, వృశ్చికమీనములై యుండెనేని యీశాన్యదిశయం దున్నవని చెప్పందగినది.

(౫) చోరప్రశ్న:—

శనిర్వా భూమిజో వాపి ప్రశ్నలగ్నాధిపస్స్వయం,
తదాచోరహృతద్రవ్యప్రశ్నమిత్యేవ నిర్దిశేత్. 126

ప్రశ్నలగ్నాధిపతి, శన్యంగారకులలో నొకండై యుండెనేని, ధనము చోరులచేత నపహరింప బడిన దనవలయును.

ఆరూఢలగ్నాధిపతిస్తృతీయ షష్ఠాష్టమస్థోవ్యయరాశిగోవా,
యదాభవేజ్జ్యోతిషకస్తదానీంవినిర్దిశేచ్చోరహృతార్థపృచ్ఛామ్.

ప్రశ్నలగ్నాధిపతి, 3-౬-౮-౧౨ ఈరాసులయం దుండినచోఁ బృచ్ఛకునకు నీవడిగినది చోరప్రశ్న యని చెప్పందగినది.

ఆరూఢా త్సప్తమాధీశః భూమిజో రవినందనః,
బుతాత్రయేచ రంధ్రేవా ద్వాదశేవా స్థితో యది. 128

ఆరూఢలగ్నమునకు సప్తమస్థానాధిపతి, శన్యంగారకులలో నొకఁడై యుండి ౬-౩-౮-౧౨ స్థానములయందుండిరేని చోరప్రశ్నయని వచింపఁదగినది.

ప్రశ్నలగ్నా త్సప్తమేశః షష్ఠేవా చాష్టమే భవేత్,
ద్వాదశేవా తదా చౌర్యప్రశ్నం తం నిర్దిశేద్బుధః. 129

లగ్నమునకు నేడవయింటివాఁడు, ౬-౮-౧౨ ఈరాసులలో నొకరాశి యందుండిన నయ్యది చోరప్రశ్నయని చెప్పఁదగినది.

(౬) చోరవయోనిర్ణయము:—

కుజ సౌమ్యౌ శ్శిశుశ్చైవ చంద్ర శుక్రౌచ మధ్యమౌ,
మంద మార్తాండ దేవేజ్య ఫణినో నష్టవిగ్రహాః. 130

ఆరూఢలగ్న మంగారకబుధులయొక్క క్షేత్రములై, యందు నాయంగారకుండుగాని, బుధుండుగాని యుండినచో, నాచౌర్యము పండ్రెండేండ్ల వయసు గలవాఁడు చేసినాఁడనియు, శుక్రచంద్రు లుండినచో మధ్యమ వయసుగలవాఁడు చేసినాఁడనియు, మఱియు సూర్యగురు శని రాహువు లుండినను, వీరు ప్రశ్నలగ్నమునందుండి నను చౌర్య మేఁబదేండ్లవాఁడు చేసినాఁడని చెప్పఁదగినది.

ప్రశ్నలగ్నం కుజబుధ క్షేత్రాణి యది తత్రచ,
క్రమాత్కుజబుధౌ స్యాతాం ద్వాదశాధికవర్షకః. 131

ప్రశ్నలగ్నము, మేష వృశ్చిక కన్యా మిథున క్షేత్రములై, ఆక్షేత్రములలో నాబుధాంగారకు లెందేని యుండినచోఁ, బండ్రెండేఁడులువయస్సు మించినవాఁడు చౌర్యముచేసినాఁడని చెప్పఁదగినది.

Scanned by CamScanner

ప్రశ్నలగ్నం శశిక్షేత్రం యది తత్రైవ చంద్రమాః,
అథవా భార్గవక్షేత్రం తత్రైవ భృగునందనః. 132
మధ్యమాయుస్తదా చోరస్స్యాదతీశ్వరభాషితం,
ప్రశ్నలగ్నం రవిక్షేత్రం యది తత్రైవ భాస్కరః. 133
అథవా మందభవనం తత్ర సూర్యసుతో యది,
అథవా గౌరవక్షేత్రం తత్ర దేవగురుర్భవేత్. 134
తదా పంచాశదధికవయాశ్చోరో భవేద్ధ్రువం,
యస్మిన్ క్షేత్రస్థితో రాహుః తదీశశ్చోదితం యథా. 135
రాహ్వాధిష్ఠితరాశేశ్చ వయో బ్రూయాత్తథా బుధః,

ఆరూఢలగ్నము చంద్ర శుక్ర క్షేత్రములై, యందు నాచంద్రశుక్రు లెవరేని యుండినచోఁ జోరుం డేఁబదిసంవత్సరములకు మించినవయసు గలవాఁడనియు, శనిగురుసూర్యులు తమస్వక్షేత్రములయందు నెవరైననుండి, ఆక్షేత్రములలో నొక్కటి ఆరూఢలగ్నముగ నుండెనేని చోరుఁ డేఁబది సంవత్సరాలు వయసుకుపైన నలువదిసంవత్సరములు వయసులోఁగ నుండువాఁ డనియుఁ జెప్పఁదగినది.

(౨) చోరజాతినిర్ణయము:—

మేషే తు బ్రాహ్మణశ్చోరః వృషభే క్షత్రియస్తథా. 136
మిథునే వైశ్యకశ్చోరః చోరశ్శూద్రస్తు కర్కటే,
సింహేతు బాంధవశ్చోరః కన్యాయాంతు పరాంగనా. 137
పుత్రో వా సోదరో వాపి తులాయాం తస్కరో భవేత్,
వృశ్చికే భృత్యకశ్చోరః యజమానస్తు కార్ముకే 138
మకరే మూషికాచోరః పితృభృత్యోఽథవా భవేత్,
కుంభేతు మాతులశ్చోరః మీనే భూమిగతం భవేత్. 139



Scanned by CamScanner

ప్రశ్నలగ్నము మేషమైనచో బ్రాహ్మణుండు చోరత్వము చేసినాఁడనియు, వృషభమయ్యెనేని క్షత్రియుండనియు, మిథునంబునకు వైశ్యుండనియు, కటకంబగునేని శూద్రుండుననియు, సింహలగ్నంబయినచో స్వబంధుజనులు తస్కరించినారనియు, కన్యయైన స్త్రీయనియు, తులారాశియైయుండినచోఁ బుత్త్రులుగాని, భ్రాతృలుగాని తస్కరించినారనియు, వృశ్చికమైయుండిన సేవకులు తస్కరించినారనియు, ధనుస్సగనుండెనేని యజమానుఁడనియు, మకరంబైన నెలుకలు మూలకమనియు, కుంభమగునేని పనికత్తెలు చేసినారనియు, మీనముగ నుండెనేని భూమియందుఁ బడియున్నదనియు నెఱుంగునది. మఱియు,

మేషే విప్రో వృషే మ్లేచ్ఛః మిథునే వైశ్యజాతయః,
కటకే శూద్రకశ్చోరః సింహే బంధుశ్చ చోరకః. 140
కన్యాయాం మాతృజో భార్యా తులాయాం చోరఇష్యతి,
వృశ్చికే మాతులశ్చోరః కార్ముకే గణికో భవేత్. 141
మకరే మూషికః కుంభే దాసీమీనే చ భూగతం,

ప్రశ్నలగ్నము మేషమగునేని తస్కరించినవాఁడు బ్రాహ్మణుండనియు, వృషభంబునకు మ్లేచ్ఛుండనియు, సింహంబునకుఁ జుట్టంబనియు, మిథునంబునకు వైశ్యుండనియు, కటకంబునకు శూద్రుండనియు, కన్యాలగ్నమునకుఁ బుత్త్రుండనియు, తులారాశికి భార్యయును, వృశ్చికమునకు మాతృసోదరుండనియు, ధనుస్సునందు గణికుండును, మకరమునందు మూషికములమూలకముగఁ దస్కరంబనియు, కుంభరాశికి పనికత్తెమూలకముగఁ జౌర్యంబనియు, మీనమునందుఁ బుచ్ఛకుం డడిగినసొత్తు నేలయందుఁ బడియుండునని చెప్పఁదగినది.

(౮) చోరుని లక్షణము:—

ఆననే మస్తకే వాగ్ని శస్త్రవ్రణకిణాన్వితః. 142

Scanned by CamScanner

ధైర్యవానుష్ణదేహశ్చ వ్యాయామీ సహసోక్తిమాన్,
చత్వారింశద్వయా చోరః ప్రశ్నలగ్నే ఘటే భవేత్. 143

ప్రశ్నలగ్నము కుంభమగునేని తస్కరుఁడు ధైర్యవంతుఁడును, ముఖమునందు వ్రణముకల్గి దానిచేఁ బ్రకాశించు మచ్చగలవాఁడును, ఉష్ణశరీరము గలవాఁడును, కష్టకార్యములు చేయునట్టివాఁడును, ప్రియోక్తులాడువాఁడును, స్త్రీలోలుండును, నలువది సంవత్సరములు వయసుగలవాఁడునై యుండునని యర్థము.

ప్రశ్నలగ్నం యది వృషః చోర శ్చతురవా గ్భవేత్,
స్వల్ప కోపోఽవివేకం చ భీరు శ్శుక్లాంబర ప్రియః. 144
కించిద్ధ్రస్వః కుక్కుటాభకంఠోఽవనత గాత్రవాన్,

ప్రశ్నలగ్నము వృషభరాశియై యుండినచోఁ, జోరుఁడు చమత్కృతి వచనములాడువాఁడును, స్వల్పకోపము, అవివేకము, భయము, తెల్ల వస్త్రములందుఁ బ్రియమును, పొట్టివాఁడును, కోడిమెడవంటి మెడకలవాఁడును, వంగినదేహమును గలవాఁడై యుండును.

మిథునం ప్రశ్నలగ్నం చేత్ స్త్రీసమాకారచేష్టితః 145
నాత్యున్నతో నాతినీచః నీలవర్ణ స్సువస్త్రధృత్,

మిథునము ప్రశ్నలగ్నం బైనచోఁ దస్కరుండు స్త్రీసమానాకారముతో వివిధ చేష్టలు చేయువాఁడును, నలుపువర్ణముగల శరీరముతోఁ బొడవు గలవాఁడును మేలైన వస్త్రములు ధరించువాఁడునై యుండునని యెఱుంగునది.

కటకం ప్రశ్నలగ్నం చేద్దేవబ్రాహ్మణభక్తిమాన్. 146
స్త్రీషు ప్రియ శ్చతురవా గ్నాతిస్థూల కృశోన్నతః,

కటకము ప్రశ్నలగ్నమయ్యేనేని చోరుఁడు, దేవబ్రాహ్మణభక్తి గలవాఁడును, స్త్రీలయందు నత్యంత ప్రియము గలవాఁడును, కృశాంగుఁడు

Scanned by CamScanner

గాఖండ, స్థూలశరీరములో చమత్కారముగ మాటాడువాఁడగునని యెఱుఁ
వది.

కన్యాలగ్నం యది భవే త్ప్రశ్నలగ్నం తదానరః. 14
సూక్ష్మబుద్ధి ర్దీర్ఘ కేశః విశాలాస్యః ప్రసిద్ధిమాన్,
శ్యామవర్ణః సమాసాంగ శ్చోరపవంవిధో భవేత్. 148

కన్యాలగ్నము ప్రశ్నలగ్నమగునేని చోరుడు సూక్ష్మబుద్ధి గలవాడును, పొడుగగు కెంద్రు కలుగలవాఁడును, వెడల్పగు ముఖముగలవాఁడును నలుపురంగులో మంచిదేహమును, కీర్తివంతుడై యుండునని యర్థము.

ప్రశ్నలగ్నం తులా స్యాచ్చే దతిస్థూలశరీరవాన్,
అత్యంతారుణవర్ణాంగః ధైర్యశాలీ భవేన్నరః. 149

తులారాశి యారూఢలగ్నమయ్యేనేని చోరుఁడు, మిక్కిలి స్థూలశరీరములోను, ధైర్యశాలియునై యెఱ్ఱనిమేను గలవాఁడై యుండునని యర్థము.

(ర) స్త్రీపురుషచోరక్రమము:—

ప్రశ్నలగ్నం యది భవేత్ మేష సింహోథ వృశ్చికః,
ధను ర్వాపహృతంద్రవ్యం పురుషేణ వినిర్దిశేత్. 150

మేష సింహ వృశ్చిక ధనుస్సులలో నొకటి ప్రశ్నలగ్నమగునేని, పురుషుడు సొత్తపహరించినట్లు చెప్పఁదగినది.

వృషభో మిథునం కన్యా కటకశ్చ తులా ఘటః,
మీనో వా మకరోవాపి ప్రశ్నలగ్నం యదాభవేత్. 151
పురుషేణ హృతం పూర్వం స్థాపితం స్త్రీవశే పునః,

వృషభ, మిథున, కన్యా, కటక, తులా, కుంభ, మీన, మకరరాసులలో నొకటి ప్రశ్నలగ్నమై, మొట్టమొదట సొత్తును పురుషుఁడు తస్కరించి, యావల స్త్రీయొద్ద నుంచినాఁడని చెప్పఁదగినది.

Scanned by CamScanner

పుంరాశౌ పుంగ్రహే దృష్టే పురుష స్తస్కరో భవేత్. 152
స్త్రీరాశౌ స్త్రీగ్రహేదృష్టే తస్కరీచ వధూర్భవేత్,
ఉదయాదోజరాశిస్థే పుంగ్రహే పురుషో భవేత్. 153
సమరాశ్యుదయే చోరీ సమస్థే స్త్రీగ్రహే భవేత్,

ప్రశ్నకాలమునందు నుదయరాశి పురుషరాశి యైయుండి దానిని పురుషగ్రహంబులు చూచినచోఁ దస్కరుండు పురుషుండనియు, స్త్రీరాశియై స్త్రీగ్రహంబులు చూచినయెడ తస్కరించినది స్త్రీయనియు, లగ్నమోజరాశియై యందుఁ బురుషగ్రహంబులుండెనేని పురుషులు తస్కరులనియు, సమరాశిగ నుండి యందు స్త్రీగ్రహంబులుండినచో స్త్రీలు తస్కరులనియుం నెఱుంగునది.

(F) చోరహృతభూషణాదిధనక్రమము:—

ఆరూఢరాశిర్మేషో వా వృశ్చికో వా యదా భవేత్. 154
సింహో వా చాపమీనౌ వా కంఠాభరణమాదిశేత్,
కన్యా వా మిథునం వాపి చాంద్రం కర్కటమేవ వా. 155
తదా చోరహృతం కర్ణభూషణం మతిమాన్ వదేత్,
వృషభతులావారూఢో యదితు భవేచ్ఛిరోభూషామ్.156
బాహ్వోరాభరణంబ్రూయాదారూఢో మకరకుంభకౌ స్యాతాం,
రాహుర్వా యది వా కేతుః ప్రశ్నలగ్నస్థితో భవేత్.157
చోరేణాపహృతం బ్రూయా చ్చరణాభరణం బుధః,

మేష వృశ్చిక సింహ ధను ర్మీనములలో నొకటి యారూఢలగ్నమై యుండెనేని కంఠాభరణము పోయినదనియుం, సింహకటకకన్యారాసులై యుం డిన గర్ణాభరణముపోయినదనియుం, వృషభతులా లగ్నములై యుండెనేని శిరో భూషణము పోయినదనియుం, మకర కుంభములయందుఁ జేతులందాల్చినసొత్తు నియుం, రాహుకేతువు లారూఢ లగ్నములయందు నుండిరేని చరణాభరణములు పోయిన దని యెఱుంగవలయును.

Scanned by CamScanner

ప్రశ్నలగ్నం రవిక్షేత్రం కుజక్షేత్ర మథాపివా. 158
తదా చోరహృతం ద్రవ్యం సాత్రికం చ వినిర్దిశేత్,

సింహ వృశ్చిక మేషరాసులలో నొకటి ప్రశ్నలగ్నం బగునేని తస్కరించిన నగ, కోణాకారములో నుండునని తెలియఁదగినది.

చంద్రస్య భవనం స్యాచ్చే త్సరంధ్రం వస్తు నిర్దిశేత్. 159
యదా శుక్రస్య భవనం శకలై ర్యుక్తమాదిశేత్,

ప్రశ్నలగ్నము కటకంబై యుండెనేని ద్వారము, లేక రంధ్రముగల నగయనియు, తులావృషభము లైనచోఁ దస్కరింపఁబడినసొత్తు, తునుకలుగల దుండునదని యెఱుంగునది.

బుధస్యవా గురోర్వాపి భవనం వర్తులం భవేత్. 160
శనిక్షేత్రం ప్రశ్నలగ్నం భవేచ్చే ద్దీర్ఘమాదిశేత్,

కన్యా మిథున ధనుర్మీనరాసులలో నొకటి యారూఢలగ్నమై యుండెనేని, పోయినసొత్తు గుండ్రముగా నుండుననియు, మకరకుంభములయందుఁ బోయినసొత్తు నిడివిగ నుండునని తెలియఁదగినది.

(౧౦) చోరద్రవ్య ముండుస్థాన క్రమము:—

ఆరూఢ లగ్నాధిపతి ర్యది స్వక్షేత్ర మాశ్రితః. 161
తదా వినష్టం తద్ద్రవ్యం స్వగృహాస్థితమాదిశేత్,
ప్రశ్నలగ్నాధిపోన్యస్య క్షేత్రం యది సమాశ్రితః. 162
అన్యగేహాస్థితం ద్రవ్య మాదిశే ద్దైవచింతకః,

ఆరూఢలగ్నాధిపతి స్వక్షేత్రోచ్చస్థానంబుల నుండెనేని పోయినసొత్తు తనయింట నున్నదనియు, అన్యక్షేత్రములయందు లగ్నాధిపతియుండెనేని యితరగృహమునందుఁ బోయినసొత్తుండునట్లు చెప్పఁదగినది.

ప్రశ్నలగ్నం రవిక్షేత్రం యదివా తత్ర భాస్కరః. 163
చంద్రస్య క్షేత్రమథవా యది తత్రైవ చంద్రమాః,
తదా చోరహృతద్రవ్యం రాజస్థానగతం వదేత్. 164
కుజస్య క్షేత్ర మథవా కుజో వా తత్ర వర్తతే,
తథా చోరహృతద్రవ్యం స్వర్ణకార సమీపదమ్. 165
బుధస్య క్షేత్ర మథవా యది తత్రైవ సోమజః,
తదా వినిర్దిశేద్ద్రవ్యం బ్రాహ్మణస్య వశే స్థితమ్. 166
గురోః క్షేత్రం ప్రశ్నలగ్నం తత్రవా దేవపూజితః. 167
తదా వినష్టం తద్ద్రవ్యం సంకరాణాం వశంగతం,
ప్రశ్నలగ్నం భార్గవస్య క్షేత్రం తత్రైవ భార్గవః. 168
తదా హృతం తద్ద్రవ్యం చ వైశ్యహస్తగతం భవేత్,
మందక్షేత్రం ప్రశ్నలగ్నమథవా తత్ర సూర్యజః. 169
తదా శూద్రహృతం బ్రూయాద్ద్రవ్యం నష్టం విచక్షణః,

కటక సింహ రాసులయందు నొకటి యారూఢలగ్నమై యుండి, తద్రాశ్యధిపతి యుండెనేని తస్కరింపఁబడినసొత్తు, రాజస్థానమునం దున్నదనియు, మేషవృశ్చికములు లగ్నములై, యందు నంగారకుం డుండినచో నష్టద్రవ్యము కంసలవానియింట నున్నదనియు, కన్యామిథునరాసులలో నొకటి లగ్నమై యందు బుధుఁడుండెనేని బ్రాహ్మణునియొద్ద నున్నదనియు, ఆరూఢ లగ్నము ధనుర్మీనములై, యందు గురువుండినచో నష్టద్రవ్యము సంకరజాతి గలవానిచేత నున్నదనియు, ప్రశ్న లగ్నము తులావృషభములై, శుక్రుఁడా రాసులలో నుండెనేని చోరద్రవ్యము వర్తకునియొద్ద నున్నదనియును, మకర కుంభములయందు శనియుండి, యది ప్రశ్నలగ్నమైనచోఁ దస్కరింపఁబడిన సొత్తు శూద్రాదిజాతిజనులచే నున్నదని చెప్పఁదగినది.

ప్రశ్నలగ్నాత్సప్తమేశః దిశో యస్యాస్త్వధీశితా. 170

అథవా దశమాధీశో యస్యాం దిశి చ వర్తతే,
తస్యాం దిశి స్థితం ద్రవ్యం వదేజ్జ్యోతిషికోత్తమః. 171

ఆరూఢలగ్నమునకు సప్తమస్థానాధిపతి యేదిశకు నధిపతియైయుండునో, యాదిశయందు నష్టద్రవ్య మున్నదనియు, మఱియు దశమస్థానాధిపతి యే దిక్కున నుండునో, ఆదిక్కున చోరద్రవ్య మున్నదనియు తెలియుగునది.

ప్రశ్నలగ్నాధిపః పాపః స్వయం పాపైశ్చ సంయుతః,
శుభవీక్షణసంబంధరహితస్తన్నసిధ్యతి. 172

లగ్నాధిపతి, లగ్నమునకు బాపత్వము నొందియుండువాఁడై, పాపగ్రహములతోఁగూడి, శుభగ్రహములతోడి సంబంధము లేకుండినపక్షమున చోరహృతద్రవ్యము లభింపదని యర్థము.

ఆరూఢలగ్నం గురుణా భృగుణాపి న వీక్షితం,
యది పాపైర్యుతం దృష్టం తద్ద్రవ్యం నైవ సిధ్యతి. 173

ఆరూఢలగ్నము గురుశుక్రులచేతఁ జూడఁబడక పాపగ్రహముచేఁ జూడఁబడినం గూడినంగాని, పోయినసొత్తు లభింపదని వచింపఁదగినది.

ప్రశ్నలగ్నాధిపః పాపః శుభైర్యుక్తోఽథ వీక్షితః,
తదా చోరహృతం ద్రవ్యం తత్క్షణాదేవ సిధ్యతి. 174

ప్రశ్నలగ్నాధిపతి పాపగ్రహమై, శుభగ్రహములతోఁ గూడిగాని చూడఁబడిగాని యుండిన పోయినధనము శీఘ్రముగ లభించు ననవలయును.

(౧౧) చౌర్యద్రవ్యము, సమీపదూరముల నుండు క్రమము దెలియు మార్గము:—

ప్రశ్నాక్షరం షడ్గుణితం రవిసంఖ్యా సమాయుతం,
అష్టభి ర్భాగమాహృత్య గ్రహాణాం ఫలమాదిశేత్ . 175
భౌమార్కయో ర్భవేద్దూరే సమీపే బుధచంద్రయోః,
మార్గే భార్గవ గుర్వోశ్చ శనిరాహ్వో ర్నదృశ్యతే. 176

Scanned by CamScanner

అనఁగా, నారూఢప్రశ్నాక్షరంబుల నాటింటిలోఁ జెంచి, ఆసంఖ్యలో నంద్రెండును జేర్చి యెనిమిదిచేత భాగించినచో, ౧ మిగిలెనేని దానికి సూర్యుండును, ౨ మిగిలినచో దానికి చంద్రుఁడనియుం, నిట్లు గ్రహంబులను నిశ్చయించుకొని అందుమీఁద సూర్యాంగారకులై యుండిరేని, పోయినసొత్తు దూరమునం గలదనియుం, బుధచంద్రులై రేని సమీపమునం గలదనియుం, గురుశుక్రులై యుండిరేని మార్గమునంగలదనియు, శనిరాహువులై రేని సొత్తు లభింప దనియుం దెలియంగి చెప్పఁదగినది. జీవప్రశ్నయుం నిట్లూహింపఁదగినది.

రాహుర్వా రవిసూనుర్వా రవిర్వా భూమిజోపి వా,
లగ్నత్రిపంచసప్తస్థాః నష్టద్రవ్యం చ సిధ్యతి. 177

ఆరూఢలగ్నమునకు ౩-౫-౭ రాసులయందు శనిరాహు సూర్యాంగారకులలో నొక్కఁడుండినచో, నష్టద్రవ్యము లభించునని వచింపఁ దగినది.

తిథివారం చ నక్షత్రం లగ్నం సంయుక్తమేవ చ,
పంచభిర్భాగమాహృత్య నష్టద్రవ్యం విచింతయేత్. 178
పృథివ్యామాదిభూతేషు జలేషు జలరోధసి,
తేజో మనుష్యహస్తేషు వాయవ్యాం గ్రహమాదిశేత్. 179
ఆకాశే పరిభాగే చ నష్టద్రవ్యం న సిధ్యతి,

ప్రశ్నకాలమునకు సరియగు తిథి వార నక్షత్ర లగ్నములు సంఖ్యను జేర్చి, అయిదుచేత భాగింపఁగ, ౧ మిగిలిన భూమియందును, రెండుమిగిలిన నుదకమునందును, మూఁడుమిగిలెనేని మనుష్యులయందును, నాల్గుమిగిలెనేని గృహమునందు నున్నదని పోయినసొత్తునుగూర్చి చెప్పవలయును. అయిదు మిగిలినపక్షమున సొత్తుదొరకదని చెప్పవలయును.

బృహస్పత్యుదయే స్వర్ణం నష్టంనాస్తీతి నిర్దిశేత్. 180
శుక్రే చతుర్థకే రౌప్యం న నష్టం భవతి ధ్రువం,
సీసం బుజే సప్తమస్థే శనౌ లోహం న జాయతే. 181

బుధోదయే త్రపుఃప్రాయం నష్టం చంద్రే చతుర్థగే,
కాంస్యం నష్టం న భవత్యంగనా చైవసప్తమే. 182
ఆరకూటం పంచమస్థే భానౌ నష్టం న జాయతే,

ప్రశ్నకాలమునందు బృహస్పతి యుదయరాశియం దుండినయెడ బంగారము పోయినదనియు, నది లభించుననియు, శుక్రుఁడు నాల్గవరాశియం దుండినచోఁ బోయినది వెండియనియు, నదిదొరకదనియుఁ, నేడవయింట నంగారకుఁ డుండెనేని సీసము పోయినదనియు, నది దొరకదనియు, నేడవ యింట శనైశ్చరుఁ డుండెనేని లోహముపోయినదనియు, నది దొరకదనియు, బుధుఁ డేడవయింట నుండెనేని సీసముతోఁగూడిన యుక్కు మున్నగునవి పోయినదనియుఁ, నది దొరకదనియు, నాల్గవయింటం జంద్రుఁడుండినచోఁ గంచుతోఁగూడినసొత్తు పోయినదనియు, నయ్యది దొరకదనియు, చంద్రుఁ డేడవరాశియందుండెనేని స్త్రీనిగురించియనియు, నది లభింపదనియు, సూర్యుఁ డైదవస్థానంబున నుండెనేని యిత్తడి పోయినదనియుఁ, నది దొరకదనియు వచింపఁదగినది.

దశమే పాపసంయుక్తే నష్టాశ్చైవ చతుష్పదః. 183
చతుష్పాదుదయే రాహౌ స్థితం నష్టశ్చతుష్పదాం,
బంధనస్థా భవేయుస్తే తత్తద్ద్విపదరాశయః. 184
బహుపాదుదయే రాహౌ బహుపాన్నష్టమాదిశేత్,
పక్షిరాశౌ తథా నష్ట మేతేషాం బంధనం భవేత్. 185

ఆరూఢలగ్నమునకు దశమస్థానమునఁ బాపగ్రహములు చేరియుండినచోఁ జతుష్పదజంతువు పోయినదనియు, రాహువు చతుష్పదరాశియైన నైదవస్థానమునందుండెనేని చతుష్పాదజంతువు పోయినదనియు, నది దొరుకుననియు, లగ్నమునకు దశమస్థానము ద్విపాదరాశియై యుండెనేని మనుష్యుఁడు కనుపింపలేదనియు, నారాశి బహుపాదరాశియై రాహు వందుండినచో బహుపదజీవము

గురించి వచింపఁదగినది. షష్ఠీరాశియైనఁ బక్షులు పోయినదనియుఁ దొరకదనియుఁ జెప్పఁదగినది.

కర్కి వృశ్చికయో ర్లగ్నే స్వగృహే నష్టమాదిశేత్,
మృగ మీనోదయే నష్టం కపోతాంతరయో ర్వదేత్. 186

ప్రశ్నకాలమునందు వృశ్చిక కటకరాసు లుదయమైనఁ బోయినసొత్తు స్వగృహమునఁ గలదనియు, మకర మీనరాసు లుదయమైన స్వగృహంబునఁ గల సందుల గొందుల బొరియలఁ గలదని చెప్పఁదగినది.

కలశే భూమిజే సామ్యే ఘటే రక్తఖగేగురౌ,
శుక్రేచ కరకేభగ్నే ఘటే భాస్కరనందనే. 187
ఆరనాళఘటే భానౌ చంద్రే లవణ భాండకే,
నష్టద్రవ్యాశ్రితం స్థానం సముద్ర ఇతి నిర్దిశేత్. 188

ప్రశ్నకాలమున నుదయరాశియందు నంగారకుఁ డుండినచో నష్టద్రవ్యము దొంతికుండలఁ గలదనియు, గురువుండిన ర్క్తకుండయం దున్నదనియు, శుక్రుఁడుండినచోఁ బిరకలలో నున్నదనియు, శనియుండెనేని యోటికుండఁ గలదనియు, సూర్యుఁడుండెనేని కడితికుండలో నున్నదనియు, చంద్రుఁ డుండెనేని యుప్పుగలకుండయం దున్నదనియుం వచింపఁదగినది.

కర్కినక్రపురంధ్రీషు నష్టద్రవ్యం న సిధ్యతి,
జీవం వినా సర్వఖగే సప్తమస్థే న సిధ్యతి. 189

ప్రశ్నకాలమునందు మకర కటక కన్యారాసు లుదయించినచో నష్టద్రవ్యము దొరకదనియు, దశమస్థానమునందు గురువుతప్ప తక్కిన యేగ్రహ మూండినను దొరకదని యర్థము.

మేషరాశౌ స్థితే భౌమే మేషమూహు ర్మనీషిణః,
తస్మిన్నర్కే స్థితే వ్యాఘ్రం గోలాంగూలో బుధే స్థితే. 190

శుక్రే గౌః వృషభశ్చంద్రే గురావశ్వం తతఃపరమ్,
మహిషి సూర్యతనయో రాహోర్గవయ ఉచ్యతే. 191

ఆరూఢకాలమునందు మేషమునం దంగారకుఁడుండిన మేఁకయనియు, సూర్యుఁడుండినచో వ్యాఘ్రాదిజంతువులనియు, బుధుఁ డుండెనేని కొండముచ్చనియు, శుక్రుఁ డుండిన వృషభం బనియు, గురువుండెనేని గుఱ్ఱమనియు, శనిరాహు లుండెనేని మహిషంబులనియు నెఱుంగఁదగినది.

ఉదయాదిత్రికాత్ ఖేటాత్ పశ్యన్తుచ్చేశ్వరాయది,
చింతితార్థాగమం చైవ స్త్రీలాభో రాజ్యసిద్ధిదః. 192

ఆరూఢలగ్నమునకు మూఁడవరాశ్యధిపతి యుచ్చరాశిస్థితుఁడై, శుభగ్రహములచేతఁ జూడఁబడినఁ జింతించిన కార్యము సిద్ధియు, దేశాంతరమునకుఁగాని, గ్రామాంతరమునకుఁగాని పోయినవారు వత్తురనియు, స్త్రీలాభమును, రాజ్యప్రాప్తియు నగు నని యర్థము.

ఉదయం చంద్రలగ్నం చ రిపుః పశ్యతి వా యుతః,
ఆయుర్హానిః రిపుస్థాన గతశ్చేద్బంధనం వ్రజేత్. 193
గతో న యది నష్టశ్చేద్బహిరేవ గతం వదేత్,

ఆరూఢలగ్నమునం దైన, చంద్రలగ్నమునం దైన పాపగ్రహంబు లుండినను, చూడఁబడినను రోగి జీవింపఁడనియు, కారాగృహమునందుఁగాని, కష్టకార్యమునం జిక్కువడు చుండువాఁడుగాని, విముక్తుఁడు కాఁడనియు, నష్టద్రవ్యముగాని, ఋణధనముగాని రానేరదనియుఁ జెప్పఁదగినది.

బలవచ్చంద్రజీవాభ్యాం కేంద్రేషు సహితేషు చ. 194
నష్టప్రశ్నేన నష్టం స్యా న్మృత్యుప్రశ్నేన నశ్యతి,
పాపదృష్టియుతే కేంద్రే బ్రూయాత్తస్య విపర్యయమ్. 195

గురుచంద్రు లారూఢలగ్నమునకు ౧-౪-౭-౧౦ స్థానములయందు బలవంతులై యుండినచో నష్టద్రవ్యము తప్పక వచ్చుననియును, మరణప్రశ్న

Scanned by CamScanner

హైనచో రోగి జీవించుననియు, గురుచంద్రులు లేక పాపగ్రహంబు లాకేంద్రంబులయందు నుండిరేని వారుచూచినను, నష్టద్రవ్యరోగప్రశ్నలు సిద్ధియగుట లేదని వచింపవలయును.

చంద్రవాఽఽశ్యమ్మి స్థితే శుక్రే జీవాదో్వ శ్యమ్మి స్థితే రవౌ,
తల్లగ్నే కార్యసిద్ధిస్స్యా త్పృచ్ఛతాం నాత్ర సంశయః. 196
ఉదయాత్సప్తమే వాఽఽశ్యమ్మి శుక్రశ్చేత్ స్త్రీసమాగమః,
ధనాగమం చ సౌఖ్యంచ చంద్రే ప్యేవం ప్రకీర్తితమ్. 197

ప్రశ్నకాలమునందుఁ జంద్రునకు దశమస్థానమున శుక్రుండును, గురువుకు దశమంబునందు సూర్యుండును, ప్రశ్నలగ్నమునకు సప్తమ దశమస్థానములయందు శుక్రుఁడును, లేక చంద్రుఁడు నుండినపక్షంబున కార్యముసంసిద్ధియును, స్త్రీలాభమును, ధనధాన్యసౌఖ్యాతిశయంబులు గల్గునని వచింపఁదగినది.

మిత్ర స్వోత్చుచ్చ మాయాంతి యది ఖేటా స్త్వరిష్టదాః,
నీచారిమాధ్యమాపన్నాః సర్వకార్యవినాశనమ్. 198

ప్రశ్నలగ్నమునకుం గాలంబునకును, శుభగ్రహములు, స్వక్షేత్రోచ్చమిత్రరాసులయం దుండఁగా నడిగినకార్యము సిద్ధి యగుననియుం, నీచమాధ్యసమన్వితులై, శత్రుస్థానమునంగాని యుండఁగా నడిగినకార్యము ఫలింపదనియుఁ జెప్పఁదగినది.

(౧౨) వివాహప్రశ్నక్రమము:—

ప్రశ్నే వైవాహికే లగ్నే కుజసూర్యబుధా యది,
వైధవ్యం శీఘ్రమాయాతి సా నారీ నాత్ర సంశయః. 199
ఉదగే మందగే నారీ రిక్తా మృతసుతా భవేత్,
చంద్రోదయే తు మరణం దంపత్యో శ్శీఘ్రమేవచ. 200
చంద్రజీవబుధా లగ్నే యది తౌ దీర్ఘజీవినౌ,

వివాహప్రశ్నకాలమునందు, లగ్నమున నంగారక రవి బుధ గ్రహము లుండినం జూచినను, వివాహస్త్రీకి వైధవ్యము సంభవించుననియు, నారూఢ లగ్నమునందు శనియుండిన నడిగినకన్యావిషయము మంచిదికాదనియు, దరిద్రురాలనియు, మృతసంతానముగలదియు, చంద్రుఁడుండినచో దంపతు లకు మరణము గల్గుననియు, చంద్ర గురు బుధు లుండిరేని దంపతులకు నాయురారోగ్యము గల్గునని వచింపఁదగినది.

ద్వితీయేఽథ నిశానాథే బహుపుత్రవతీ భవేత్. 201
స్థితాయద్యర్క మందారా మానక్లేశాదరిద్రతా,
ద్వితీయే రాహుసంయుక్తే సా భార్యా దుష్టచారిణీ. 202
శుభగ్రహాః ద్వితీయస్థాః మంగళాయుష్య వృద్ధిదాః,

ఆరూఢలగ్నమునకు ద్వితీయస్థానము చంద్రుఁడుండిన నాస్త్రీకిఁ బుత్ర వృద్ధిగలదనియు, సూర్యశన్యంగారకు లుండిరేని మానహానియును, దరిద్రమును గల్గును. రాహుకేతువు లుండిరేని దుర్నడతలు గలదియగును. శుభగ్రహము లుండినచో దీర్ఘాయువుతోనుండు భార్యగలదని వచింపఁదగినది.

తృతీయే శనిరాహుభ్యాం చేత్సా వంధ్యా భవతి ధ్రువమ్.203
అన్యే తృతీయరాశిస్థాః ధనసౌభాగ్యవృద్ధిదాః,

మూఁడవయింట శనిరాహువు లుండినచో స్త్రీ గొడ్రాలనియు, అన్యగ్రహములుండెనేని ధనసౌభాగ్యయుక్తయగు ననవలెను.

చతుర్థేఽర్క నిశానాథా తిష్ఠతో యది పాపినీ. 204
శనిశ్చేత్ స్తన్యహీనా స్యాదహిస్స్వపత్న్యవత్యసా,
బుధ జీవారశుక్రాశ్చేత్ అల్పజీవనవత్యసా. 205

ప్రశ్నలగ్నాది చతుర్థస్థానమున సూర్యచంద్రు లుండినచో పాప సహితస్త్రీయనియు, శనియుండినచో స్తన్యము లేనిదనియు, రాహువుండ

ఖు సవతిగలదియును, గురుబుధాంగారకు లుండిరేని యల్పసుఖము గలదియై యుండునని యర్థము.

పంచమే యది సౌరస్స్యా ద్వ్యాధిసంపీడితా భవేత్,
చంద్రాదిత్యౌతు వంధ్యాస్యా దహిశ్చే న్మరణం భవేత్.206
ఆరశ్చే త్పుత్రనాశస్స్యా త్పాపిశ్చే పాణిగ్రహోచితే,
శుక్రజీవబుధాస్స్యశ్చే ద్బహుపుత్రవతీ భవేత్ 207

ప్రశ్నకాలమునందు లగ్నమునకు నైదవయింట శనియుండెనేని వ్యాధిపీడితురాలైన స్త్రీ గల్గుననియు, సూర్యచంద్రులుండిరేని గొడ్రాలగుననియు, రాహువుండినచో స్త్రీకి మరణము గల్గుననియు, కుజుఁ డుండినయెడ సంతానహాని యగుననియు, శుక్రబుధగురు లుండిరేని బహుపుత్రులు గల్గునని వచింపఁదగినది.

షష్ఠే శశీ చేద్విధవా బుధః కలహకారిణీ,
షష్ఠేతిష్ఠతి శుక్రశ్చే ద్దీర్ఘమాంగళ్యధారిణీ. 208
అన్యే తిష్ఠంతిచే న్నారి సుఖినీ వృద్ధిమత్యపి,

ప్రశ్నలగ్నమునకు నాఱవయింటఁ జంద్రుఁ డుండెనేని స్త్రీ విధవయగుననియు, బుధుఁడుండెనేని కలహకారిణియనియు, శుక్రుఁ డుండెనేని దీర్ఘాయుస్సు గలదనియు, నితరగ్రహములుండిరేని పుత్రపౌత్రసౌఖ్యాభివృద్ధి గల్గునని యర్థము.

సప్తమస్థే శనౌ నారీ త్వరసావిపతిర్భవేత్. 209
వ్యాధిగ్రస్తా భవేన్నారీ సప్తమస్థే రవౌ యది,
పరేణాపహృతాయాంతి కుజేతిష్ఠతి సప్తమే. 210
సప్తమస్థే నిశానాథే జ్వరపీడావతీ భవేత్,
బుధజీవౌ సమృద్ధిస్స్యా ద్రాహుశ్చే ద్విధవా భవేత్. 211
శుక్రశ్చే త్పుత్రసిద్ధిస్స్యా ద్వధూర్మృత్యుం ప్రయాస్యతి,

Scanned by CamScanner

ప్రశ్నలగ్నమునకు నేడవరాశియందు శనియుండెనేని త్వరగా నా స్త్రీ విధవరాలగుననియు, సూర్యుఁ డుండెనేని వ్యాధిపీడితయనియు, అంగారకుఁ డుండెనేని పరపురుషునితోఁ గ్రీడించునది యనియు, చంద్రుఁ డుండెనేని జ్వరపీడితయనియు, బుధగురులుండిరేని పుత్రసహిత ధనాలిశయము గలదనియు, రాహువుండెనేని విధవయనియు, శుక్రుఁ డుండెనేని పుత్రవతియును, భర్తకుమున్న మరణమునొందునది యనియు నెఱుంగునది.

అష్టమస్థా శ్శుక్రగురు భుజంగా నాశయంతి చ. 212
శనిజ్ఞౌ వృద్ధిదౌ చంద్రో మారయత్యేవ భామినీం,
ఆదిత్యారౌ పునర్యాభస్యా త్ప్రశ్నే వైధవ్యమాదిశేత్. 213

ప్రశ్నలగ్నమునకు నెనిమిదవయింట శుక్రుఁడు, గురువు, రాహు చంద్రులుండిరేని శీఘ్రముగ నా స్త్రీ మరణమొందుననియు, శనిబుధులుండిరేని ఐశ్వర్యముగలదియనియు, సూర్యాంగారకులుండిరేని వైధవ్యముచేతఁ బునర్వివాహముగలది యనియు నెఱుంగునది.

నవమే యది సౌమ్యస్స్యాద్వ్యాధిహీనా భవేద్వధూః,
అన్యేతిష్ఠంతి నవమే యది వంధ్యా న సంశయః. 214

ప్రశ్నలగ్నమునకు నవమస్థానమునందు బుధుఁడుండెనేని వ్యాధిలేని స్త్రీయనియు, గురుచంద్రులుండిరేని బహుపుత్రవతియనియు, అన్యగ్రహంబులచేత గొడ్రాలగునని యెఱుంగునది.

దశమే యది చంద్రస్స్యా ద్వంధ్యా భవతి భామినీ,
భార్గవేయది వేశ్యాస్స్యా ద్విధవార్కికుజావుభౌ. 215
రిక్తాగురుశ్చేత్ జ్ఞాదిత్యౌయది తస్యాశ్శుభం భవేత్,

ప్రశ్నలగ్నమునకు దశమస్థానమునందుఁ జంద్రుఁ డుండినచో నా స్త్రీ గొడ్రాలగుననియు, శుక్రుఁడుండెనేని వేశ్యవలెనుండుననియు, శన్యంగారకు

Scanned by CamScanner

యుండెనేని వైధవ్యముగల్గుననియు, గురు వుండెనేని దరిద్రురాలనియుఁ, బుధ సూర్య లుండెనేని శుభమగుననియుఁ జెప్పఁదగినది.

లాభస్థానగతాస్సర్వే పుత్రసౌభాగ్యవృద్ధిదాః. 216
లగ్నాద్ద్వాదశగే చంద్రే యది స్యాన్నాశమాదిశేత్,
శనిభౌమౌ యదిస్యాతాం సురాపానవతీ భవేత్. 217

ప్రశ్నకాలమునందు ౧౧-వ యింట నేగ్రహ ముండినను, సుఖసౌభాగ్యార్థధాన్యాదులతోఁ గూడిన స్త్రీ యనియు, ౧౨-వ యింటఁ జంద్రుఁడుండెనేని శీఘ్రముగ నాస్త్రీమృతినొందుననియు, శన్యంగారకులుండిరేని, కల్లు సారాయి మాంసాదులుభుజించెడు స్త్రీయనియు, బుధుఁడుండెనేని పుత్రవతియనియు, గురు వుండెనేని ధనధాన్యసంయుక్త స్త్రీయనియు, రాహు సూర్యులుండిరేని గొడ్రాలనియు, శుక్రుఁడుండినచో సుఖసౌభాగ్యయుత యనియు నెఱుంగఁదగినది.

(౧3) గర్భప్రశ్నక్రమము:—

పుత్రోత్పత్తి నిమిత్తం యత్ప్రశ్నే స్త్రీభిః కృతే సతి,
ఉదయారూఢలగ్నేషు రాహుశ్చే ద్గర్భమాదిశేత్. 218
లగ్నాద్వా చంద్రలగ్నాద్వా త్రికోణే సప్తమేపి వా,
బృహస్పతిస్థ్సితో వాపి యది పశ్యతి గర్భిణీ. 219

గర్భప్రశ్న యడుగుకాలమున నారూఢలగ్నమునంగాని, యుదయ లగ్నమునంగాని రాహు వుండెనేని గర్భము ధరించినదనియు, ప్రశ్నలగ్న చంద్రలగ్నములకు ౫-౯-౭ ఇండ్లయందు గురువుండినను, జూచినను గర్భము ధరించి యున్నదని వచింపఁదగినది.

శుభవర్గేణ యుక్తశ్చే త్సుఖప్రసవమాదిశేత్,
అరినీచగృహస్థశ్చే త్సుతారిష్టం భవిష్యతి. 220



Scanned by CamScanner

ప్రశ్నలగ్నమునకు ౯-౫ రాసులయందుఁగాని, చంద్రరాశి కేదవరాశి యందుఁగాని గురువుండెనేని సుఖప్రసవమనియు, నీచారిరాసులలో గురువుండె నేని శిశువుకు నరిష్టము ప్రాప్తించుననియు వచింపఁదగినది. గురువు శుభాంశల యందుఁగాని యుండవలెను.

లగ్నాత్త్రినవద్యూనేషు శుక్రాదిత్యేందవః క్రమాత్,
తిష్ఠంతి చేన్న గర్భస్స్యా ద్దేకత్రైతే స్థితా యది. 221

లగ్నమునకు ౩-౫-౯-౭ రాసులయందు సూర్య చంద్ర శుక్ర లుండి రేని, లేక ఆగ్రహము లొక్కరాశియం దుండినను గర్భము ధరించలేదనియు దెలుపఁదగినది.

లగ్నా దోజస్థితే చంద్రే పుత్రం సూతే సమేసుతాం,
యథానక్షత్రరాశీనాం యథాయోగం స్త్రియం సుతామ్.

ప్రశ్నలగ్నమునకు నోజరాశియందుఁ జంద్రుఁడుండెనేని, సమరాశి యందుండెనేని పుత్రిక గల్గుననియు, ప్రశ్నకాలమునందు నందునక్షత్రము నకు నేరాశియగునో, ఆరాశియందుండు స్త్రీపురుషగ్రహములంబట్టి పుత్రీ పుత్రులయొక్కభావము వచింపఁదగినది.

లగ్నాత్తృతీయే నవమే దశమైకాదశేపిచ,
భానుస్థితశ్చే త్పుత్రస్స్యా త్తథైవ చ శనైశ్చరః. 223
ఓజస్థానగతా స్సర్వే గ్రహాశ్చే త్పుత్రసంభవః,
సమస్థాన గతాస్సర్వే యది పుత్రీ న సంశయః. 224

ప్రశ్నలగ్నమునకు ౩-౯-౧౦-౧౧ స్థానములయందు శనిసూర్యులుం డిన, నొక్కఁడుండినంగాని పుత్రజననమనియు, నోజరాశి సర్వగ్రహంబు లుండిరేని పుత్రజననమనియు, సమరాశియై యందు నన్నిగ్రహంబు లుండిరేని పుత్రికాజననమని చెప్పఁదగినది.

Scanned by CamScanner

ఆరూఢాత్సప్తమం రాశిం యావచ్ఛీతాంశురేష్యతి,
తావన్నక్షత్రసంఖ్యాతం దివసం సూయతే సుఖమ్. 225

ఆరూఢరాశి మొదలుగ యేడవరాశియందుఁ జంద్రుఁడు సంచరించు వఱకు నెన్ని నక్షత్రములో నాసంఖ్యదినంబులకు సుఖప్రసవ మగునని చెప్ప వలయును.

తిథిప్రకారసంయుక్తం తారకావారసంయుతం,
ఏకోనం సప్తభిర్గ్రాసం సమే స్త్రీ విషమే పుమాన్. 226

ప్రశ్నకాలమునందుఁగల తిథివారనక్షత్రసంఖ్యల నొకటిగాఁ జేర్చి, ఆ సంఖ్యలయం దొక్కటిమాత్రము త్రోసివేసి యేడుచే భాగింపఁగ ౨-౪-౬ మిగిలెనేని పుత్త్రికయనియు, ౧-౩-౫-౭ మిగిలెనేని పుత్త్రుఁడనియుఁ వచింపఁ దగినది.

(౧౪) వ్యాధిప్రశ్నక్రమము:—

వ్యాధిస్థాన మిదం ప్రాహుః మూర్ధ్ని వక్త్రే భుజే కరే,
వక్షసి స్తనయోః కుక్షౌ కట్యామూలేచ మేహనే. 227
ఊరూపాదేచ మేషాద్యాః రాశయః పరికీర్తితాః,
కుజో మూర్ధ్ని ముఖే శుక్రః స్కంధయో ర్భుజయో ర్బుధః.
చంద్రో వక్షసి కుక్షౌచ భానుర్నాభే రథో గురుః,
ఊరౌ శనీ రాహుపాదే గ్రహాణాం స్థానమీరితమ్. 229
ఏతేష్వేవ స్థలేషు స్యాన్నష్టమేతేషు రాశిషు,
పాపయుక్తేషు దుష్టేషు నీచారిస్థేషు రుగ్భవేత్. 230

మేషమునకు శిరంబనియు, వృషభమునకు ముఖమనియు, మిథునమునకు భుజములనియు, కటకమునకు నఱచేతులనియు, సింహమునకు వక్షమనియు, కన్యకు స్తన్యములనియు, తులకు గర్భమనియు, వృశ్చికమునకు నడుమనియు,

ధనస్సునకు పాసనంబులనియుఁ, మకరమునకు మేఢ్రయోనులనియుఁ, కుంభమునకుఁ దొడలనియు, మీనమునకుఁ గాళ్లనియు శరీరమునకుఁ జెప్పఁబడును. ఈయంగములు వ్యాధిస్థానములని తెలియఁదగినది.

మఱియు శిరంబునకు నంగారకుండనియుఁ, ముఖమునకు శుక్రుండనియు, కంఠభుజంబులకు బుధుండనియు, వక్షమునకుఁ జంద్రుఁడనియు, నాభికి సూర్యుండనియు, తొడలకు శనిగురువులనియు, పాదాదులకు రాహుకేతువులనియు నెఱుంగఁదగినది. ఇట్లెఱింగి, ఆయాస్థానంబులయందుఁ బ్రశ్నంబట్టి పాపగ్రహంబు లుండినను, జూచినను ఆస్థానంబులకు నధిపతులైన గ్రహములు నీచమూఢారిరాసులయం దుండినను, ఆయాస్థానములకు వ్యాధిగలుగునని వచింపఁదగినది.

షష్ఠాష్టమే పాపయుతే దృష్టే వ్యాధి ర్న శామ్యతి,
షష్ఠాష్టమే శుభయుతే రోగశాంతిశ్చ జాయతే. 231
వ్యాధి మోక్షస్తు వక్తవ్యః తయోస్తు శుభయుక్తయోః,

ప్రశ్నలగ్నమునకు ౬-౮ స్థానములయందుఁ బాపగ్రహములుండినను, జూచినను రోగము గల్గి నివృత్తి కాదనియును, ఆస్థానములయందు శుభగ్రహము లుండినను, జూచినను రోగముగల్గి నివృత్తి యగుననియుఁ జెప్పఁదగినది.

రోగస్థానా ద్భవేదస్థే పాపఖేటయుతేపివా. 232
తత్రస్థే చంద్రసంయుక్తే మరణం రోగిణాం ధ్రువం,

రోగస్థానమునకు నాలవరాశికి నేడవరాశియందుఁ బాపగ్రహంబు లుండినను, జూచినను ఆయేడవరాశికి నాలవయింటఁ జంద్రుఁ డుండెనేని రోగికి నవశ్యముగ మరణము గల్గునవలయును.

ఆరూఢా న్మరణస్థానం తస్మాదష్టమగశ్శశీ. 233
పాపాః పశ్యంతి చే న్మృత్యుః రోగిణాం కథయేత్సుధీః,

Scanned by CamScanner

తృతీయే భానుసంయుక్తే దశమే పాపసంయుతే. 234
దశాహాన్మరణం బ్రూయాచ్ఛుక్రజీవౌ తృతీయగౌ,
సప్తాహాన్మరణం బ్రూయా ద్రోగిణా మపి బుద్ధిమాన్. 235

ఆరూఢలగ్నమునకు నెనిమిదవయింటఁ జంద్రుఁడుండి పాపగ్రహములు మరణస్థానమును జూచిరేని, రోగికి మరణమనియును, ఆలగ్నమునకు మూఁడవయింట సూర్యుఁడుండి పాపగ్రహములు పదవయింట నుండిరేని, పదిదినములకు రోగి మృతినొందుననియు, లగ్నమునకు మూఁడవయింట గురుశుక్రులుండిరేని, మూఁడుదినములకు రోగి మరణము నొందుననియుం జెప్పఁదగినది.

ఉదయే చతురశ్రే వా పాపే త్వష్టదినా న్మృతిః,
లగ్నద్వితీయగాః పాపాః చతుర్దశదినా న్మృతిః. 236
లగ్నా ద్వి నిధనే పాపాః దశమే పాపసంయుతే,
త్రిదినా న్మరణం కింతు దశమే పాపసంయుతే. 237
తస్మా త్సప్తమగాః పాపాః మృతి ర్దశదినా ద్భవేత్,

ఆరూఢలగ్నమునకు నెనిమిది నాల్గు రాసులయందుఁ బాపగ్రహము లుండెనేని రోగి తొమ్మిది దినములలోఁగ మరణమునొందుననియు, లగ్నమునందు ద్వితీయస్థానమునందుఁ బాపగ్రహములుండెనేని పదునాల్గుదినంబులకు మృతిగల్గుననియు, రెండెనిమిదియిండ్లఁ బాపగ్రహము లుండిరేని మూఁడు దినములకు మృతియనియు, లగ్నమునకు దశమస్థానమునందును, తద్దశమరాశి కేడవరాశియందును పాపగ్రహము లుండిరేని రోగికిఁ బదిదినములలోఁగ మరణము సంప్రాప్తించు ననియుఁ జెప్పఁదగినది.

(౧౫) వృష్టిప్రశ్నక్రమము.—

జలరాశిషు లగ్నేషు జలగ్రహ నిరీక్షితే. 238
కథయేద్వృష్టి రస్తీతి విపరీతే న వర్షతి,

[illegible]

జలరాశిషు శుక్రేందూ లగ్నతో వృష్టిరుత్తమా, 239
జలరాశిషు తిష్ఠంతి శుక్రశశినౌ కరాః,
ఆరూఢోదయరాశేర్వా త్వవశ్యంత్యధికవృష్టయః. 240
ఏతే స్వక్షేత్ర ముచ్చం వా విశ్యంతి యది కేంద్రగాః,
త్రిచతుర్థపాదంతా స్వధాన్య వృష్టి ర్భవిష్యతి. 241

చంద్రశుక్రులు జలరాశులయం దుండిరేని బాగుగ వానకురియు నదియు, జలరాశు లారూఢలగ్నమందైన శుక్రచంద్రు లుండిరేని, అత్యధికవృష్టి కల్గుననియు, ఆలగ్నమునకు గురుశుక్రచంద్రులు కేంద్రస్థిత్రోచ్చ స్థానములయం దుండినం, [illegible] వాన కురియునని యర్థము.

లగ్నా చ్చతుర్థే శుక్రస్స్యా త్తద్దినే వృష్టి రుత్తమా,
కేంద్రేషు మందభౌమజ్ఞరాహవో యది సంస్థితాః. 242
పృచ్ఛతో నైతి కథయేదథవా చండమారుతః,
పాపాస్సౌమ్యా విమిశ్రాశ్చే దల్పవృష్టిశ్చ జాయతే. 243
చాపస్థా భౌమరాహ్వా చే ద్వృష్టి ర్నాస్తీతి కీర్తయేత్,

ఆరూఢలగ్నమునకు నాల్గవరాశియందు శుక్రుఁ డుండెనేని ఆదినమున నధికవృష్టి కల్గుననియు, కేంద్రస్థానములయందు శన్యంగారకబుధరాహు లుండిరేని వర్షము లేదనియు, గాలిమాత్రము గల్గుననియు, మరియుఁ గేంద్రముల యందు శుభపాపగ్రహము లుండిరేని యల్పవృష్టి కల్గుననియు, ధనస్సునందు కుజరాహులు చేరి యుండినచో వాన లేదని చెప్పఁదగినది.

(౧౬) కూపప్రశ్నక్రమము:—

అథ వక్ష్యే విశేషేణ కూపఘాతవినిర్ణయమ్. 244
ఆయామే త్వష్టరేఖాస్స్యుః తిర్యగ్రేఖాస్తు పంచ చ,

ఏవంకృతే భవేత్కోష్ఠా న్యష్టవింశతి సంఖ్యయా. 245
ప్రభాతే ప్రాఙ్ముఖోభూత్వా కోష్ఠేష్వేతేషు బుద్ధిమాన్,
ఏవం కోష్ఠద్వయం త్యక్త్వా తృతీయేశ దిశాం క్రమాత్.
కృత్తికాదిత్రయంన్యస్య తదధో రౌద్రభం న్యసేత్,
తదుత్తరేషు త్రిషుచ పునర్వస్వాదికత్రయమ్. 247
తత్పశ్చిమాది యామ్యేషు మఖాపిత్రావసానకం,
తద్దక్షిణయుతే స్వాతీ విశాఖాన్యస్యతత్పరమ్. 248
ప్రదక్షిణక్రమా దన్య నక్షత్రాణిచ తారకాః,
మధ్యాహ్నే దక్షిణాస్యస్స్య త్పశ్చిమాస్యోనిశాముఖే.
మధ్యాహ్నే న్మఖమారభ్య మైత్రభాద్యం నిశాముఖాత్,
అర్ధరాత్రౌ ధనిష్ఠాద్యం పూర్వవద్గణయే త్క్రమాత్. 250

కూపచక్రనిర్ణయము ఎట్లనఁగా, తూర్పుపడమర నిడివిగ నెనిమిదిరేఖలును, దక్షిణోత్తరముగ నడ్డముగ నైదురేఖలును వ్రాసినచో, నిరువదెనిమిది (౨౮) కోష్ఠము లగును. దైవజ్ఞుఁడు ప్రాతఃకాలమునందుఁ బ్రాఙ్ముఖుఁడై, ఆకోష్ఠములయందు నీశాన్యదిశనుండు రెండుకోష్ఠములనువదలి మూఁడవకోష్ఠము మొదలుగను, కృత్తికానక్షత్రము మొదలు మూఁడునక్షత్రములనువ్రాసి, పిదప నార్ద్రానక్షత్రమునువ్రాసి యందులకు నుత్తరదిశగఁ బునర్వసు, పుష్యమి, ఆశ్లేషలను వ్రాసి, దానికిదక్షిణముగ మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్తలను వ్రాసి దానికి దక్షిణముగ స్వాతి, విశాఖలను వ్రాసి, తక్కిననక్షత్రములను సవ్యముగ వ్రాయవలయును. మధ్యాహ్నకాలమునందు దక్షిణాభిముఖుఁడుగను, రాత్రియందుఁ బశ్చిమాభిముఖుఁడుగను, అర్ధరాత్రియం దుత్తరాభిముఖుఁడుగను, మధ్యాహ్నమునందు మఖానక్షత్రము మొదలుగను, రాత్రియందు ననూరాధ మొదలుగను, అర్ధరాత్రియందు ధనిష్ఠ మొదలుగను జూడఁదగినది.

Scanned by CamScanner

యన్నక్షత్రం తదా సిద్ధం ప్రశ్న కాలే విశేషతః,
కృత్తికాస్థానమారభ్య పూర్వావ ద్గణయేత్సుధీః. 251
యత్రేందుర్ద్రాశ్యేతేత్ర సమృద్ధ ముదకం భవేత్,
శుక్రనక్షత్రకోష్ఠేవా జలమస్తీ త్యుదాహారేత్. 252
జీవనక్షత్రకోష్ఠేషు తత్ర స్వర్ణ ముదీరయేత్,

ప్రశ్నకాలమునందు నేనక్షత్రమో ఆనక్షత్రమువఱకు, కృత్తికమొదలుగ గొంచి, చంద్రుఁడేరాశియం దుండునో, ఆరాశియందు కూపమునిర్మింప నుదక మధికముగ నుండునని చెప్పఁదగినది. శుక్రనక్షత్రకోష్ఠమునందును, బృహస్పతినక్షత్రకోష్ఠమునందును, మధురోదకము సమృద్ధిగ నుండునని వచింపఁదగినది.

తులోక్షకర్కికుంభాళి మీనన క్రాఖ్యరాశయః. 253
జలరూపా స్తదుదయే జలమస్తీతి నిర్దిశేత్,
తదస్తే చంద్రశుక్రౌ చే దస్తి తత్ర బహూదకమ్. 254
బుధజీవోదయే తత్ర కించి జ్జలముదీరయేత్,
ఏతాః రాశీః ప్రపశ్యంతి యది శన్యర్క భూమిజాః. 255
జలం న విద్యతే తత్ర ఫణిదృష్టే బహూదకం,

తుల, వృష, కటక, మకర, వృశ్చిక, మీనరాసులు జలరాసులనియు, నీజలరాసులు ప్రశ్నకాలమునం దుదయించినచో, నుదకము సంపూర్ణముగఁ గలదనియు, లగ్నమునకు సాల్గవరాశియందు శుక్రచంద్రు లుండిరేని యధికోదకము గలదనియు, గురుబుధు లుండిరేని యల్పోదకమనియుఁ జెప్పఁదగినది. పైఁ జెప్పఁబడినరాసులను, సూర్యాంగారకశనులు చూచినం, గూడియుండిన నుదక మాస్థలమునందు లేదనియు, రాహువుండినంగాని, చూచిన నుదక మధిష్టముఁ గలదని చెప్పఁదగినది.

అధోదృష్టి గ్రహాయుతే అధస్తాదేవోదకం భవేత్. 256
ఊర్ధ్వదృష్టిగ్రహే రాశౌ ఊర్ధ్వమేవోదకం భవేత్,

Scanned by CamScanner

ఊర్ధ్వాధఃస్థలయోః పాపాః తిష్ఠంతి దిశి చోదకమ్. 257
అధోజలం చతుస్థ్సానం అ స్తేనద్వ్యాగమో భవేత్,
దశమే నవమే చైవ కేచిదాహుర్మనీషిణః. 258
జలాజలగ్రహావశా జ్జలనిర్ణయమీరయేత్,

ప్రశ్నలగ్నమునందు నధోదృష్టిగ్రహము లుండినచో నధికోదకము కదులోఁతున నున్నదనియు, నూర్ధ్వదృష్టిగ్రహము లుండెనేని యుదకము పైననుండుననియు, ఊర్ధ్వాధోదృష్టిగ్రహములు లగ్నాత్కేంద్రరాసుల యందుఁ బాపగ్రహములతోఁ గూడినచో నిర్ణయించిన స్థలమునకు సమీప స్థలమున నుదకము గలదనియు, చతుర్థకేంద్రమునందు మాత్ర ముండినేని ప్రయాసచేత నుదకముగల్గుననియు, వాచతుర్థ కేంద్రమున నధోదృష్టిగ్రహములు మాత్రముండినేని క్రీనీరుండుననియు, అధోదృష్టిగ్రహములు నవమ దశమరాసులయం దుండినేని యధికజలము లుండు ననియు చెప్పఁదగినది.

పరాశక్తిచక్రము.

| | | | |
|---|---|---|---|
| ౧ గురువు. | ౨ విష్ణువు. | 3 వాసవుఁడు. | ౪ భృగువు. |
| ౫ విధాత. | ౬ విశ్వకర్మ. | ౭ వాయువు. | ౮ అగ్ని. |
| ౯ యముఁడు. | ౧౦ పిశాచము. | ౧౧ కుజుఁడు. | ౧౨ ధ్రువుఁడు. |
| ౧3 చంద్రుఁడు. | ౧౪ బుధుఁడు. | ౧౫ కుబేరుఁడు. | ౧౬ ఈశ్వరుఁడు |

Scanned by CamScanner

పరాశక్తేః ప్రవక్ష్యామి చక్రం సర్వార్థ దర్శకమ్. 259
ఆయామరేఖాః పంచాపి తిర్యగ్రేఖాశ్చ పంచచ,
విలిఖేత్సాధక స్తత్ర కోష్ఠ షోడశకం భవేత్. 260
గురువిష్ణుముఖాన్దేవా న్తత్రావాహ్య యథాక్రమం,
తత్రోన్నమో భగవత్యై పరాశక్త్యై నమో స్త్వితి. 261
మంత్రమేతం సముచ్చార్య శక్తిం ధ్యాత్వా పరాంశివాం,
కోష్ఠే పృచ్ఛక నిర్దిష్టే దేవతా యా ప్రతిష్ఠితా. 262
తద్దేవతానుసారేణ ఫలం బ్రూయా ద్విచక్షణః,

సర్వకార్యసిద్ధిని విశదపఱచునట్టి పరాశక్తిచక్రమును వివరించెదను.— నిడివిగ నైదుగీఁతలును, అడ్డముగ నైదుగీఁతలును గీసినచోఁ బదారింట్లేర్పడును. అందులో, ౧-గురువు, ౨-విష్ణువు, ౩-వాసవుఁడు, ౪-భృగువు, ౫-విధాత, ౬-విశ్వకర్మ, ౭-వాయువు, ౮-అగ్ని, ౯-యముఁడు, ౧౦-పిశాచము, ౧౧-కుబేరుఁడు, ౧౨-ధాత్రీశుఁడు, ౧౩-చంద్రుఁడు, ౧౪-బుధుఁడు, ౧౫-రుద్రుఁడు, ౧౬-ఈశ్వరుఁడు. ఈవిధముగ గురువు మొదలుగల దేవతల నావాహనమొనర్చి, సాధకుఁడు, "ఓం నమో భగవత్యై పరాశక్త్యై నమః" అను మంత్రమును జపించి, ఆచక్రములోఁ బరదేవతయగు పరాశక్తిని ధ్యానముచేసికొని, ప్రశ్నయడిగెడివాండ్రను, చక్రమునంగలసంఖ్య నొకదానిని చేతిచేఁ దాకుమనిచెప్పి, అట్లు చూపఁబడిన సంఖ్యయందుదేవతంబట్టి అనుకూల ప్రతికూలాదులు చెప్పదగినది.

ఆదిమస్తు గురు స్తత్ర చింతితార్థాగమశ్శుభం,
ద్వితీయో విష్ణుదైవత్యః చింతితార్థశ్శుభం భవేత్. 263
ఉద్యోగ ధనలాభాది చింతితార్థా ప్తిరిష్యతే,
తృతీయో వాసవ స్తత్ర చింతితార్థస్య సిద్ధిదః. 264

Scanned by CamScanner

చతుర్థో భృగురిత్యుక్తః తత్రాభీష్టార్థసిద్ధికృత్,
పంచమస్తు విధాతాస్యా త్తత్ర భవ్యఫలం భవేత్. 265
ఆరోగ్యం కార్యసిద్ధిశ్చ ప్రేక్షితార్థాగమస్సుఖం,
వాయుస్తు సప్తమ స్తత్ర చింతితార్థో న సిధ్యతి. 266
అష్టమోగ్ని స్తత్ర కష్టం కార్యహానిశ్చ జాయతే,
నవమో యమదైవత్యః తత్ర వ్యాపారహానికృత్. 267
దశమస్తు పిశాచస్స్యా త్తత్ర కార్యం న సిధ్యతి,
ఏకాదశః కుజ స్తత్ర శత్రురోగభయం భవేత్. 268
ద్వాదశస్తు ధ్రువ స్తత్ర కార్యం కష్టేన సిధ్యతి,
చంద్రస్త్రయోదశ స్తత్ర కార్యసిద్ధిస్సు శీఘ్రతః. 269
చతుర్దశో బుధ స్తత్ర క్షేమకార్యాప్తి సౌఖ్యదః,
కుబేరః పంచదశకః ధాన్యలాభ సుఖప్రదః. 270
ఈశ్వరష్షోడశ స్తత్ర చింతితార్థో న సిధ్యతి,
భవేత్కష్టదశేత్యేవం ఫలమూహ్యం మనీషిభిః. 271

పైనవ్రాయఁబడియుండు పదారిండ్లచక్రమునకు ఫలాఫలము లెట్లనఁగా.-

(౧) గురువు గనుక, తలఁచినకార్యము సంసిద్ధియగుననియు,

(౨) విష్ణువుకు, నెంచినకార్యము చక్కఁగ నగుననియు,

(౩) వాసవుఁ డైనందుచేత, కార్యమునం దధికలాభము గల్గుననియు,

(౪) భృగువు గనుక, ఇష్టసిద్ధి యగుననియు,

(౫) విధాత దీనియందు నెంచినకార్య మగుననియు,

(౬) విశ్వకర్మ, దీనియందు ఆరోగ్యము, కార్యసిద్ధియు, శుభము గల్గుననియు,

Scanned by CamScanner

(౭) వాయువు, తలఁచిన కార్యము కాదనియు,

(౮) అగ్ని, దీనియందు నధికకష్టము, కార్యహాని యగుననియు,

(౯) యముఁడైయుండుటవలన, తెంచిన కార్యము విఘ్నమగుననియు,

(౧౦) పిశాచము గనుక, కార్యము కానేరదనియు,

(౧౧) కుజుఁడు గనుక, శత్రుభయము రోగభయము గల్గుననియు,

(౧౨) ధర్ముఁడైనందుచేఁ, గష్టముచేతఁ గార్యమగుననియు,

(౧౩) చంద్రుఁడు గనుక, కార్య మతిశీఘ్రముగ నగుననియు,

(౧౪) బుధుఁడు గనుక, తలంచిన కార్యసిద్ధియును క్షేమమగుననియు,

(౧౫) కుబేరుఁడు గనుక, ధనధాన్యలాభాదులు గల్గుననియు,

(౧౬) ఈశ్వరుండగుటచేత, తెంచిన కార్య మాలస్యముచే నగుననియు నిట్లు వచింపఁదగినది.

Scanned by CamScanner

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ౧౧౧ | ౨౧౧ | ౧౩౧ | ౨౩౧ | ౩౧౧ | ౩౩౧ | ౪౧౧ | ౪౩౧ |
| ౧౧౨ | ౨౧౨ | ౧౩౨ | ౨౩౨ | ౩౧౨ | ౩౩౨ | ౪౧౨ | ౪౩౨ |
| ౧౧౩ | ౨౧౩ | ౧౩౩ | ౨౩౩ | ౩౧౩ | ౩౩౩ | ౪౧౩ | ౪౩౩ |
| ౧౧౪ | ౨౧౪ | ౧౩౪ | ౨౩౪ | ౩౧౪ | ౩౩౪ | ౪౧౪ | ౪౩౪ |
| ౧౨౧ | ౨౨౧ | ౧౪౧ | ౨౪౧ | ౩౨౧ | ౩౪౧ | ౪౨౧ | ౪౪౧ |
| ౧౨౨ | ౨౨౨ | ౧౪౨ | ౨౪౨ | ౩౨౨ | ౩౪౨ | ౪౨౨ | ౪౪౨ |
| ౧౨౩ | ౨౨౩ | ౧౪౩ | ౨౪౩ | ౩౨౩ | ౩౪౩ | ౪౨౩ | ౪౪౩ |
| ౧౨౪ | ౨౨౪ | ౧౪౪ | ౨౪౪ | ౩౨౪ | ౩౪౪ | ౪౨౪ | ౪౪౪ |

పైన వ్రాసియుండు చక్రములోని సంఖ్యలకు ఫలక్రమము.

(౧౧౧) సంతోషము, పశులాభము, కల్యాణము, వ్యవహారజయము, ప్రయాణముచేతఁ గార్యాలస్యసిద్ధియు నగును.

(౧౧౨) మనఃక్లేశము కష్టముమీఁదఁ గార్యసిద్ధి.

(౧౧౩) సంతానలాభము, స్త్రీసుఖము, వ్యాపారోద్యోగప్రయత్న సిద్ధియు, గొప్పవారిస్నేహము, వివాహాదిశుభకార్యార్థసిద్ధియు నగును.

(౧౧౪) గృహమునందే దేవతారాధనముచేయుట మంచిది. పరోపకారము, ఇష్టమగువారిం దెచ్చిపెట్టుకొనుటచేత మంచిది. శుభసుఖార్థములు గలుగును.

Scanned by CamScanner

(౧౨౧) బంధుసన్మానము, గౌరవము, ఇష్టకార్యానుకూలము, వ్యాపారసిద్ధి, కళత్రదేహసౌఖ్యము, పుత్రధనధాన్యలాభము, శత్రునాశము, వ్యవహారమునందుఁ గష్టమై జయమగును.

(౧౨౨) నూతనస్నేహితులవలనజయము, లాభము, ప్రయాణము, మహాసాధుజనదర్శనము, తత్వమార్గవిచారము, మంత్రౌషధకార్యానుకూల్య మగును.

(౧౨౩) కష్టము, వ్యాధిచేతహాని, కార్యవిఘ్నము, కలహము, ధనవ్యయము, మరణవార్త. అనాచారప్రవర్తనము, పనిలేక తిరుగుట గల్గును.

(౧౨౪) పరదేశగ్రామాదులకుఁ బోయినవారు క్షేమముగనుండుటయు, చింతలేకుండుటయు, శత్రునాశము, ఋణధనలాభము, బంధుజనదర్శనము, కల్యాణసిద్ధియునగును.

(౨౧౧) తలంచినపనిమంచిది, కార్యానుకూలము, . స్త్రీచింత, ఆయురారోగ్యభాగ్యము, రోగపరిహారము, వ్యవహారాదు లనుకూలము, నిశ్చింత, దైవానుగ్రహమును గల్గును.

(౨౧౨) దేవతారాధనవలన, దలంచినకార్యానుకూలము, వ్యాధిపరిహారము, శత్రునాశనము, నూతనవ్యాపారాలోచనము, లాభము, పుత్రజననము, పరజనస్నేహము, ఋణధనలాభము గల్గును.

(౨౧౩) స్వకార్యచింత, కార్యసిద్ధి, బంధూపకారము, కష్టపరిహారము, శుభకార్యము, గృహభూవననిర్మాణసిద్ధి, పెద్దలవలన నిష్టసిద్ధియగును.

(౨౧౪) జాగ్రత్తతోఁ దలఁచిన కార్యమునందుఁ బ్రవేశించినచో ననుకూలము, కార్యముచెడిపోయి కట్టకడ జయమగును. అపాయాదికార్యము, శత్రుభయము, కార్యమాలస్యముచేత జయము.

(౨౨౧) సంవత్సరముమీఁద జయము, వ్యాపారోద్యోగలాభము, దూరదేశ ప్రయాణము, సాధుదర్శనము, రాజజనస్నేహము, సుఖశుభకార్యసిద్ధి, నూతన కార్యాలోచన, ధర్మసిద్ధి గల్గును.

Scanned by CamScanner

(౨౨౨) తలంచిన కార్యము కష్టము, ధనవ్యయము. సుఖము లేదు.

(౨౨౩) నష్టముగల్గును, కలహము, ఋణధనపీడ, ప్రాణసంకటము, కార్యవిఘ్నము, మిత్రజనద్వేషము, పరదేశసంచారము గల్గును.

(౨౨౪) ఈతలంచినపని కానేరదు, స్త్రీకలహము, పుత్రహాని, బంధుమిత్ర మనస్తాపము, జీవనోపాయమునకు కష్టము, కల్లలాడుటయును నగును.

(౧౩౧) దురాశగల్గియుండుటచేత దేవునను గ్రహము గల్గదు, కార్యముకాదు, ప్రయాణము, ధనవ్యయము, కష్టము, చోటుమారుటయును నగును.

(౧౩౨) కష్టముచేతఁ గార్యసిద్ధి, అయిన దృఢముగ నమ్మవలదు, మనః క్లేశము, ధనమూలకష్టము, మిత్రజనద్వేషము గలుగును.

(౧౩౩) సుఖము, శుభము, భూకృషిలాభము బంధూపకారము, వివాహము, గృహనిర్మాణము, మానరక్షణ మగును.

(౧౩౪) మిత్రజనులవలన నెంచినకార్యమగును, స్త్రీభోగము, పశులాభము, వ్యాపారాభివృద్ధి, ఋణధనలాభము, మృష్టాన్నభోజనము, ప్రయాణసిద్ధి, సంతోషము గలుగును.

(౧౪౧) దేవతారాధనచేతఁ దలంచినకార్యమగును, సకలరోగములు పరిహారము, కష్టము లేదు, సుఖముగల్గును.

(౧౪౨) తలంచిన కార్యము చేత బహులాభము, అనేకజనులు చేయు కార్యసిద్ధి, కల్యాణము, నూతనాంబరభూషణలాభము, ఋణము తీరును, మిత్రసహాయముగల్గును.

(౧౪౩) కార్యవిఘ్నము, దుఃఖము, బంధుస్వజనమృతి, కలహము, రాజదండన, కష్టము, ధనవ్యయము, అగ్ని వ్రణ శస్త్రపీడలు, అధికాయాసము గలుగును.

(౧౪౪) లాభము, పుత్రలాభము, రాజబంధుమిత్రజనులచేతజయము, సుఖముగల్గును.

(౨౩౧) కార్యముకానేరదు, రాజకోపము, మనస్తాపము, మానహాని, కపటకార్యము, అపజయము గల్గును.

(౨౩౨) కష్టముగల్గి కార్యవిఘ్నము, మరణము, వ్యాపారోద్యోగ విఘ్నము, అకాలభోజనము, అనాచారము గలుగును.

(౨౩౩) గర్భముగల్గును, సస్యవృద్ధియు, పశుధనలాభము, ధర్మోపకారము, బంధుకల్యాణదర్శనము, శుభకార్యము, కార్యసిద్ధి, శత్రునాశము, ప్రయాణజయము గలుగును.

(౨౩౪) ఈకార్యమునందు శుభము, సుఖము, కార్యసిద్ధి, జయము, బంధుమిత్రజనసల్లాపము.

(౨౪౧) ఆలస్యముచేత కార్యసిద్ధి, కన్యావిషయము, స్త్రీమూలకకలహము, ఆయురారోగ్యభాగ్యము గలుగును.

(౨౪౨) అన్యులవలన నిష్టసిద్ధి, పరదేశము, పరగ్రామసంచారము గలుగును, జయమగును, చోరధనలాభము, శత్రునాశమగును.

(౨౪౩) ఈకార్యము కష్టము, కానేరదు, శత్రుబాధ గలుగును.

(౨౪౪) సుఖముగలదు, జయము, గృహలాభము, ఋణధనలాభము గల్గును.

(౩౧౧) సౌఖ్యము, మనోభీష్టసిద్ధి, వ్యవహారజయము, నూతనబంధుమిత్రజనదర్శనము, బ్రాహ్మణజనోపకారము, దైవారాధనముచేత లాభము, కనకరత్నవ్యాపారలాభము, ధైర్యము, ఋణధనమువచ్చుట, సంతానము గలుగును.

(౩౧౨) అధికారముచేత కీర్తి, అధికలాభము, ఉద్యోగము, స్త్రీ
శయ్యాసుఖము, సంగీతవిద్యాలాభము, కష్టపరిహారము గల్గును.

(౩౧౩) వివాహముచేయుటచేత జయము, దేవతాప్రతిష్ఠ, అకస్మాద్ధ
నము, స్త్రీరత్నలాభము, వాహనమువలన మేలు, పశువిక్రయముచేత లాభము,
ధాన్యాదులవలన నష్టముకాదు, పరులచేత సహాయము గలుగును.

(౩౧౪) ఆలస్యముగ సిద్ధి, అరణ్యగ్రామములోనివస్తువ్యాపార
లాభము, ఈడుకానివారితోడిచెలిమి, అధికనిద్ర, కార్యము మంచిది.

(౩౨౧) రాజదండనాదులచేత ధనవ్యయము, దుర్జనస్నేహము, అప
కీర్తి, అపవాదము, మనశ్చింత వ్యాపారవిఘ్నము గల్గును.

(౩౨౨) తలంచినకార్య మతిశీఘ్రముగ సిద్ధి, పరనిశ్చయము, ఋణ
ధన చింతితార్థలాభము, దేహసౌఖ్యము, నష్టము కల్గదు.

(౩౨౩) నిశ్చయముగ నెంచినకార్యము మంచిదగును, దేవునిపూజిం
చుటమేలు, భాగ్యము, పుత్రలాభము గల్గును.

(౩౨౪) రాజజనులచేత నిశ్చయముగ కార్యసిద్ధి, అధికసెలవు, పరోప
కారము, బంధుజనాదరణ, వివాహోపకారము గల్గును.

(౩౩౧) శీఘ్రముగ దలంచినకార్యమగును, గృహము-నేల-పశు-
సస్యచింత, వివాహలాభము, ఋణధనలాభము గల్గును.

(౩౩౨) మేలుగలదు, శరీరారోగ్యము, వ్యాపారలాభము, మంత్ర
తంత్రౌషధసిద్ధి, భూషణవస్త్రలాభము గల్గును.

(౩౩౩) కార్యసిద్ధి, శత్రుజయము, మేలు, నిశ్చింత, దేహసుఖము
గలదు.

(౩౩౪) శుభము, కార్యసిద్ధి, అనేకజనసభకార్యము, అన్యస్థలమునకుఁ
బోవుటకు నిశ్చయించినది మేలు, జయము గల్గును.

Scanned by CamScanner

(౩౪౧) ఆలస్యముగ పొందినకార్యమగును, గొప్పవారిస్నేహముచేత మేలు, గృహప్రవేశము చేయుట మంచిది.

(౩౪౨) ధర్మసత్రనిర్మాణము, దేవతానుగ్రహము, సిద్ధి, శత్రుజయము, ఇష్టము సంసిద్ధి యగును.

(౩౪౩) కుటుంబములోని కలహము విడుచును, ప్రభుజనసహాయము గల్గును, గృహనివాసము మంచిది, దేహసుఖము గల్గును. సంతానము దేవతారాధనముచేత గల్గును.

(౩౪౪) జయముగల్గును, కల్యాణదర్శనము, రాజద్వారమునందు శుభముగల్గును, కష్టము విడుచును, చింతపడపనిలేదు.

(౪౧౧) సంవత్సరములు గడచి కార్యమగును, భూగృహవ్యాపార ఋణధన స్త్రీమూలకచింత, నిజముగ మేలుగలదు.

(౪౧౨) దేవుని ఆరాధించుటచేత నిష్టసిద్ధియగును, బంధుమిత్రులచేత నిశ్చయముగ కార్యసిద్ధి, మేలుగలదు, భయములేదు.

(౪౧౩) లాభము, వ్యాపారమూలకలాభము, కష్టపరిహారము, భుజించుటచేత దేహసుఖము, భయములేదు, నిజము.

(౪౧౪) కష్టముసంభవించి పిదప జయమగును, నూతనజనులు సహాయము చేయుందురు, నిశ్చింతగ నుందనగును.

(౪౨౧) ఆలస్యముగఁ దలంచినపనియగును, అన్యజనదర్శనము, అపకారము చేయువారు నష్టమొందుదురు, వనము భూమి బావులు కట్టడముల చేత మేలు.

(౪౨౨) రాజదండనము, ధనవ్యయము, చివరకు శత్రునాశము, జయముగల్గును, చోరధనలాభము, కష్టపరిహారము, దేహసుఖము, భయము లేదు.

Scanned by CamScanner

(౪౨౩) మంచిమేలుంగలదు, వ్యాపారసిద్ధి, స్నేహితముచేత జయము.

(౪౨౪) తలంచినకార్యము అలభ్యముగనగును. జయముగలదు.

(౪౩౧) లాభము, ధనసంబంధచింత, గృహము, స్త్రీపుత్త్రజనలాభము, రాజభయపరిహారమగును.

(౪౩౨) శుభము, ప్రయాణముచే జయము, సస్యాభివృద్ధి, జలసమృద్ధి, సుఖముగలదు.

(౪౩౩) స్నేహితులవలన జయము, దేహసౌఖ్యము, బంధుసమ్మానము, కీర్తి, క్షీరాభివృద్ధిగలదు.

(౪౩౪) తలంచినకార్యముచేత నధికలాభము, మ్లేచ్ఛ చండాల జనుల వలన వ్యాపారసిద్ధి, రత్నలాభము, వ్యవహారజయము గలదు.

(౪౪౧) జయముకానేరదు, కష్టము, మానహాని, కారాగృహప్రవేశము, ధనవ్యయము, మేలులేదు.

(౪౪౨) శీఘ్రముగనెంచినకార్యమగును, జయము, కల్యాణము, బంధూపకారము, జలసమృద్ధిగలదు.

(౪౪౩) నష్టముగల్గును, మేలులేదు, వ్యాధిపరిహారముగాదు.

(౪౪౪) జయముగలదు, పశుధనధాన్యలాభము, శత్రునాశము, కన్యాలాభముచేత నాయురారోగ్యభాగ్యప్రదము, కీర్తి, మిత్రజనులచేత నిష్టసిద్ధి, గృహనిర్మాణము, బంధులాభము గలదు.

సిద్ధనాథేన సిద్ధేన సర్వలోకహితైషిణా,
ఇత్థం రచితమారూఢరత్నసిద్ధాంజనం మయా. 272
ఇదం మహ్యం మహాదేవః ప్రాదాత్కరుణయా ప్రభుః,
న కర్తవ్యోఽత్ర సందేహః సత్యమీశ్వరభాషితమ్. 273

Scanned by CamScanner

ఇదం సమ్యక్సమాలోచ్య ప్రవదేద్యది కాలవిత్,
తత్సర్వం సఫలం సత్యం నాత్ర కార్యా విచారణా. 274

సిద్ధనాథుం డనునాపేరున, సర్వలోక హితంబుకొఱకు నారూఢరత్న సిద్ధాంజన మనుగ్రంథమును రచియింపఁబడినది. సకలలోకేశ్వరుం డీగ్రంథ విషయమంతయు దయసెంచి యుపదేశించినాఁడు. కాఁబట్టి యీశ్వరుఁ డను గ్రహించిన విషయ మగుటంజేసి చెప్పఁబడిన దంతయు సత్యముగనుండును. కావఁజూఁ డీగ్రంథమును, జక్కఁగఁ నాత్మ యంపు నాలోచించి దృఢనిశ్చయము చేత నడుగవచ్చినవారికిఁ జెప్పినపక్షంబున నిస్సందేహముగ ఫలించునని నాచేఁ జెప్పఁబడినది.

---

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

Scanned by CamScanner